నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 8-10-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:57 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

కమ్మగ క్రమ్ముచు నిమ్ముగ
చెమ్మంగిల జేయ కనుల-చిన్ముద్రలతో
నిమ్మహి"నాక్టోపస్సు ది
నమ్ము"ను జరుపగ వలయును నవ పర్వముగాన్ !!

(అక్టోబరు 8 ప్రపంచ
ఆక్టోపస్ దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

సత్కారం చీత్కారం
సహజమే సర్కారుకు
మంచి చేస్తేనే కదా
మరోసారి పవరుకు...
గమ్యాలు లక్ష్యాలు
గొప్పతనమే సాధిస్తే
పాలకులు గల్లంతే
ప్రజలు మరీ రోధిస్తే

-వేల్పుల నారాయణ
9440433475

వచ్చే ఆరు నెలల్లో వామపక్ష ఉగ్రవాద రహిత దేశంగా మారుస్తాం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : వచ్చే ఆరు నెలల్లో భారత్ ను వామపక్ష ఉగ్రవాద రహిత దేశంగా మార్చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోసారి ఉద్ఘాటించారు. చత్తీస్‌గఢ్ అబుజ్ మడ్ దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్, 31 మంది కీలక మావోయిస్టుల మృతి ఘటన నేపథ్యంలో .. నక్సల్ ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హోంమంత్రులు, ఉన్నత పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఒకరకంగా మావోయిస్టులే టార్గెట్?గా కేంద్ర ప్రభుత్వం తన చర్యల వేగాన్ని పెంచింది. ఈ స్థితిలో సోమవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హోంశాఖ సమీక్ష సమావేశమయ్యారు.

ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారకా తిరుమలరావు, చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ హాజరయ్యారు.

2026 మార్చి నాటికి నక్సలిజం అంతం,

అర్బన్ నక్సల్ అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షత వహించారు. ఈ భేటీలో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హోం మంత్రులు, సీఎస్‌లు, డీజీపీలు, కేంద్ర మంత్రులు, పలు కీలక శాఖల కార్యదర్శులు, కేంద్ర సాయుధ బలగాల, ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. దేశంలో మావోయిస్టు సమస్యను లేకుండా చేయడమే ప్రస్తుత లక్ష్యమని ఇప్పటికే అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణ, రాష్ట్రాల భాగస్వామ్యంపై చర్చించారు.

ఈ సమీక్ష సమావేశానికి ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్?ఘడ్, కేరళ రాష్ట్రాల మంత్రులు, అధికారులు హాజరయ్యారు.

మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం ఉన్న భద్రత సమస్య నుంచి ఆయా ప్రాంతాలకు విముక్తి కల్పించడం, సమాచార వ్యవస్థను నెలకొల్పడం, ఆయా ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాల ఏర్పాటు వంటి కీలక అంశాలపై చర్చించారు.

కేంద్రం చేపట్టే కార్యక్రమాల వివరాలను రాష్ట్రాలకు ఆయా శాఖల కేంద్ర మంత్రులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుతం చేపట్టిన ఆపరేషన్, సాయుధ బలగాల కార్యాచరణ, బలగాల మోహరింపు వివరాలను ఇంటిలిజెన్స్ అధికారులు అందించారు.

మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలకు అభివృద్ధి సాయాన్ని అందిస్తున్న మరో ఐదు కేంద్ర శాఖల మంత్రులతో పాటు డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్, కేంద్ర, రాష్ట్రాల ఉన్నతాధికారులు, కేంద్ర సాయుధ బలగాలకు చెందిన సీనియర్ ఆఫీసర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల్లో నక్సల్స్ ఏరివేత, తాజా పరిస్థితులు, అభివృద్ధి ఇతర అంశాలపై చర్చించారు

ఆపరేషన్ కగార్ సక్సెస్

నక్సల్ ఏరివేత కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ కగార్ లో నక్సల్ ను ఏరివేత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. వివిధ అధికారుల మనో భావాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రాష్ట్రాల డీజీపీలు మాట్లాడారు.

వీరు తెలిపిన అంశాల ప్రకారం, . ముఖ్యంగా మారుమూల ప్రాంతాల అభివృద్ధికి నక్సల్ పెద్ద అడ్డుగోడగా నిలిచారు. అంతేకాదు ప్రభుత్వం గిరిజనులకు అందిస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మావోలు అడ్డుకుంటున్నారనే వాదన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయి. అంతేకాదు మారుమూల గిరిజన ప్రాంతాల్లోని యువకులను బలవంతంగా మావోయిస్టు పార్టీలో చేర్చుకుంటున్నారనే వాదన వినిపిస్తోంది. వారి దళంలో చేరకపోతే కుటుంబ సభ్యులను ఊచకోత కోస్తారనే భయంతో కొంత మంది గిరిజనులు, స్థానికులు బలవంతంగా మావోయిస్టు పార్టీలో చేరుతున్నారు. మరికొందరు స్వచ్ఛందంగా మావో సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరుతున్నట్లు సమాచారం. ఈ దిశలో గత పదేళ్లలో నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా ఎన్నో ఆపరేషన్లను కేంద్రం చేపట్టింది. అలాగే యువత, కొత్తవారు నక్సలిజం వైపు ఆకర్షితులు కాకుండా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది.

కొన ఊపిరిలో వామపక్ష ఉగ్రవాదం

ప్రస్తుతం వామపక్ష తీవ్రవాదం కొన ఊపిరితో ఉందని కేంద్ర హోంశాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. తాజా లెక్కలే ఇందుకు నిదర్శనమని తెలిపింది. గడిచిన 280 రోజుల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో 202 మంది నక్సల్స్ మృతిచెందారని ప్రకటించింది. అలాగే ఈ ఏడాది 723 మంది మావోయిస్టులు లొంగిపోగా, 812 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించింది. ఇక 2010తో పోల్చితే మావోయిస్టులు చేపట్టిన హింసాత్మక ఘటనలు72 శాతం మేరకు తగ్గినట్టు గణాంకాలు చెబుతున్నాయి.

హింస కారణంగా చనిపోయినవారి సంఖ్య కూడా 86 శాతం తగ్గిందని కేంద్రం తెలిపింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 14,400 కి.మీ. పొడవైన రోడ్లతోపాటు 6,000 మొబైల్ టవర్లు నిర్మించినట్టు వివరించింది. ఉగ్రవాద రహిత దేశమే లక్ష్యంగా.. దేశంలోని ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమం సమతూకంతో నడవాలి. సమాంతన ఉగ్రవాద పాలనపై దండెత్తాలి. అందుకు రవాణా. సమాచార వ్యవస్థల్ని బలోపేతం చేసుకోవాలి. ఇక్కడ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలి. కేంద్ర బలగాలతో రాష్ట్ర పోలీసులూ జత కలవాలి. నిఘా వ్యవస్థను పటిష్ట పర్చుకోవాలి. చత్తీస్ గఢ్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టిగా పని చేశాయి. దశాబ్దాలుగా తిష్టవేసిన మావోయిస్టుల ఏరివేతలో సత్ఫలితాలు సాధిస్తున్నాయి. గ్రామాల్లో పరిస్థితి మారింది. ప్రజలు ప్రజాస్వామ్యం వైపు మొగ్గు చూపుతున్నారు. ఎన్నికలు సక్రమంగా జరుగుతున్నాయి. త్వరలోనే మావోయిస్టుల రహిత రాష్ట్రంగా చత్తీస్ గఢ్ ఆవర్భించబోతోందని, ఇందుకు ఏపీ, తెలంగాణ, ఒడిషా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే సంపూర్ణ సహకారం ఇచ్చాయని, ముస్తుందు మరింత అప్రమత్తం కావాలని కేంద్ర మంత్రి అమిత్ షా కోరారు.

వైద్య శాస్త్రంలో ఇద్దరికి నోబెల్ బహుమతి

న్యూ డిల్లీ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : వైద్య శాస్త్రంలో చేసిన అసాధారణ పరిశోధనకు గాను ఇద్దరు అమెరికా డాక్టర్లకు నోబెల్ బహుమతి ప్రకటించారు. విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రవ్కూన్ ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.

జన్యు కార్యకలాపాలను నియంత్రించే ప్రాథమిక సూత్రమైన 'మైక్రో ఆర్ఎన్ఏ' పాత్రపై వారిరువురు చేసిన పరిశోధనకు గాను వారీ అవార్డు పొందారు. నోబెల్ అసెంబ్లీ వారి ఆవిష్కరణ "ఆర్గనిజమ్స్ ఎలా అభివృద్ధి చెందుతాయి,ఎలా పనిచేస్తాయి అనేదాన్ని ప్రాథమికంగా నిరూపించబడ్డాయి'' అని పేర్కొంది.వైద్య శాస్త్రంలో ఇప్పటి వరకు 227 మంది నోబెల్ బహుమతి అందుకున్నారు.ల్రైడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న జరిగే వేడుకల్లో నోబెల్ బహుమతితో పాటు , లక్ష డాలర్లను అందజేస్తారు. ఈ వారమంతా నోబెల్ ప్రైజ్ ల ప్రకటన కొనసాగుతుంది. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, శాంతి, సాహిత్యం, ఆర్థిక రంగాలకు నోబెల్ ప్రైజ్ లను ప్రకటించనున్నారు.

వచ్చే విద్యా సంవత్సరం నుండి మోడల్ స్కూల్ మాదిరి బీసీ గురుకులాలు

–పదవ తరగతి పాస్ కాగానే నేరుగా ఇంటర్మీడియట్
–బీసీ గురుకులాల్లో ఎన్ఎస్ఎస్,ఎన్సిసి,స్కౌట్స్ అండ్ గైడ్స్
–అన్ని గురుకులాల్లో ఎంసెట్ ,నీట్ కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు
- బీసీ గురుకుల పాఠశాలలో ఈ నెల 15-31 లోపు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలి
–బీసీ గురుకులాలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండాలి
–గురుకుల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
–హాస్టల్ వార్డెన్ ల ప్రమోషన్ల పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం..
- బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తమ ప్రభుత్వం విద్యకు ప్రథమ స్థానం కల్పిస్తున్నామని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. బంజారాహిల్స్ లోని కొమురంభీమ్ భవన్ లో జరిగిన బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కలిసి దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో గురుకులాల పనితీరు పై వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ లకి మించి తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు రాబోతున్నాయని ఇందు కోసం ఈ సంవత్సరానికి 5 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. బీసీ గురుకులాలు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండాలని ఈ సంవత్సరానికి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. అధికారుల పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. మెస్ చార్జీల పెంపు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని గ్రీన్ ఛానెల్ ద్వారా బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు అదనపు కరికులం యాక్టివిటీస్ దృష్టి సారించాలనీ సూచించారు.వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రస్తుతం మోడల్ స్కూల్ లో అమలవుతున్న మాదిరి గురుకులాల్లో కూడా పదవ తరగతి ఉత్తీర్ణత కాగానే నేరుగా ఇంటర్మీడియట్ కి వెళ్ళేలా విద్యాశాఖకు ఆదేశాలు ఇచ్చారు. గురుకులాల్లో ఇంటర్మీడియట్ కంప్యూటర్ తో పాటు అన్ని కోర్స్ లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థులకు రెడ్ క్రాస్, జెఆఅ, జూనా , స్కౌట్స్ అండ్ గైడ్స్ లలో ప్రతి విద్యార్థి రెండిటిలో ఉండేలా చూడాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం సూచించారు. అన్ని గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎంసెట్ ,నీట్ కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.గురుకులాల్లో ఏఎన్ఎం లు విధిగా విద్యార్థుల ఎత్తు ,బరువులు కొలవడంతో పాటు రక్తహీనత లేకుండా చూడాలని సూచించారు. గురుకుల సమస్యల పై ఎమ్మెల్యే ,ఎంపి ఆ జిల్లా మంత్రి ,ఎమ్మెల్సీ లు వారి నిధుల నుండి కేటాయించేలా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. దసరా సెలవుల అనంతరం ఈనెల 15 – 31 లోపు ప్రతి గురుకులాల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని వారి నుండి సలహాలు సూచనలు తీసుకొని ఫీడ్ బ్యాక్ అందించాలన్నారు. దసరా పండగ లోపు రెంటెడ్ గురుకుల భవనాలకు 50 శాతం అద్దె చెల్లిస్తామని యజమాని తో మాట్లాడి భవనాల్లో మౌలిక వసతులు కల్పించేలా వారితో మాట్లాడాలని సూచించారు. విద్యార్థులు క్రీడలు , కల్చరల్ యాక్టివిటీస్ , ఫిజికల్ ఫిట్నెస్ , వ్యాసరచన పోటీలు ఏదైనా అంశంపై డిబెట్ లు ,సైన్స్ ఇన్నోవేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్టడీ సర్కిల్ల ద్వారా మోటివేషన్ స్పీచ్ ఏర్పాటు చేయాలని , రికార్డు అవ్రైన్ క్లాస్ లు నిర్వహించాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి గురుకుల లో బాక్స్ ఏర్పాటు చేసి ఆర్జిట లు పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల లకు స్థల పరిశీలన చేయాలని త్వరలోనే భావనల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని గురుకులాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని 11 వందల కోట్లతో 25 వేల పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించామని 19 వేల మందికి ప్రమోషన్లు ,35 వేల మందికి బదిలీలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు . ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో నియామకాలు పూర్తి చేశామన్నారు. దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న మోడల్ స్కూల్ సిబ్బందికి కూడా బదిలీలు పూర్తి చేశామని తెలిపారు.అనంతరం బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూల్ కి మంచి చరిత్ర ఉందని నాణమైన విద్యతో పాటు పిల్లల్లో క్రియేటివిటీ పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు 360 రోజుల్లో 300 రోజులు మీతోనే ఉంటారని వారిని మీ సొంత పిల్లల మాదిరి చూసుకోవాలని సూచించారు. నాయకత్వ దోరణి లో బిసి గురుకులాలు వెళ్తున్నాయని సూచించారు. ఎస్సి ,ఎస్టీ, మైనార్టీ గురుకులలకు బీసీ గురుకులాలు ఆదర్శంగా ఉన్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ వచ్చిన తరువాత మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు ఉండవన్నారు. సంవత్సరానికి 5-6 లక్షలు ఫీజ్ కట్టిన అలాంటి స్కూల్ లు ఉండవని ముఖ్యమంత్రి గారి ముందస్తు దృష్టితో కొత్తగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు వస్తున్నాయన్నారు ఒక్కో విద్యార్థి ఒక్కో అంశంలో నిపుణులుగా ఉండేలా ప్రోత్సహించాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ లు ప్రమోషన్ల పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారే సమస్య పరిష్కారం చేసుకొని రావాలని సూచించారు. డిబిసిడివోస్ , ఏడిబిసిడివోస్ పోస్టులు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చారు.

ప్రజల మేలు కోసమే హైడ్రా - ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్, అక్టోబర్ 7 : 'హైడ్రా'పై నిరాధారమైన ఆరోపణలతో ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సచివాలయంలో మీడియాతో భట్టి మాట్లాడారు. గతంలో హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్ అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి నగర పరిధిలో చాలా చెరువులు, పార్కులు, కబ్జాలకు గురయ్యాయని, కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ వ్యక్తిగత అజెండాలు లేవని భట్టి స్పష్టం చేశారు.

గతంలోనూ మూసీ ప్రక్షాళనకు ప్రయత్నాలు గతంలోనూ చెరువులను కాపాడటంతో పాటు మూసీ ప్రక్షాళనకు ప్రయత్నాలు జరిగాయని, కానీ కాలక్రమేణా ఆ పనులకు పలుమార్లు బ్రేకులు పడ్డాయని విక్రమార్క తెలిపారు. నగరం నడిబొడ్డున ఉన్న మూసీని మణిహారంగా మార్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. శాటిలైట్ ఆధారిత సర్వేతో కబ్జాలపై పూర్తి సమాచారాన్ని ఇప్పటికే అధికారులు సేకరించారని ఆయన తెలిపారు

మాది ప్రజా ప్రభుత్వం తమది ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వమని డిప్యూటీ సీఎం అన్నారు. పారదర్శక ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఓ మంచి పనిపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని భట్టి విక్రమార్క ఆక్షేపించారు. కేవలం ప్రజలకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

బస్సు బోల్తా.. నలుగురు మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : బస్సు బోల్తా పడి నలుగురు ప్రయాణికులు మృతి చెందిన ఘటన గుజరాత్ లో జరిగింది. సుమారు 35 మంది యాత్రికులతో వెళ్తున్న బస్సు బనస్కాంతలో దంత ప్రాంతానికి సమీపంలోని త్రిసూలియా ఘాట్ వద్ద అదుపుతప్పి బోల్తా పడింది.

ఈ ప్రమాదంలో మరో 25 మందికి గాయాలైనట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని సమీపంలో ఉన్న ఆస్పత్రులకు తరలించగా.. వైద్యులు చికిత్స చేస్తున్నారు.

తీవ్రంగా గాయపడినవారిని పాలన్పూర్ సివిల్ ఆస్పత్రికి తరలించారు.

పోలీసులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబాజీ ఆలయంలో దర్శనానంతరం.. దంత ప్రాంతానికి యాత్రికులను తీసుకెళ్తున్న బస్సు ప్రమాదానికి గురైంది.

బస్సు లోయలో పడకుండా బోల్తా పడి ఆగడంతో.. భారీ నష్టమే తప్పిందన్నారు.

లోయలో పడి ఉంటే భారీగా నష్టం వాటిల్లి ఉండేదని, ఇది మరో పెద్దప్రమాదంగా మారేదని తెలిపారు.

ప్రేమోన్మాది దారుణం .. యువతిపై చాకుతో దాడి

బాపట్ల అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్. : ఆంధ్రప్రదేశ్‌లో దారుణం జరిగింది. ఓ ప్రేమోన్మాది యువతిపై చాకుతో దాడి చేసి గాయపరిచాడు. అడ్డువచ్చిన యువతి తల్లిదండ్రులపైనా కూడా దాడిచేసి గాయపరిచాడు. బాపట్ల జిల్లా లో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. భార్గవ్‌రెడ్డి అనే యువకుడు యువతి ప్రేమించట్లేదని అర్ధరాత్రి ఆమె ఇంటికెళ్లి చాకుతో దాడి చేశాడు.కూతురుని కాపాడుకునేందుకు అడ్డువచ్చిన తల్లిదండ్రులపై దాడి చేశాడు. దీంతో గాయపడ్డ ముగ్గురిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దాడికి పాల్పడ్డ నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు

డిజిటల్ కార్డులకు ఎలాంటి దరఖాస్తులు స్వీకరించడం లేదు

– పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్. చౌహాన్

హైదరాబాద్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పొందేందుకు పౌరసరఫరాల శాఖ అప్లికేషన్ విడుదల చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో వ్యాపిస్తున్న వదంతులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఎలాంటి దరఖాస్తులు స్వీకరించడం లేదని స్పష్టం చేసింది.సామాజిక మాధ్యమాల్లో రేషన్ కార్డు లేని కుటుంబాలు దరఖాస్తు పూర్తిచేసి ఆధార్ సంఖ్య, కుటుంబ సభ్యుల జనన ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ ఫోటో జతచేసి స్థానిక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కు ఇవ్వాలని ప్రచారం జరుగుతోంది. ఈ విషయం ప్రభుత్వం, పౌరసరఫరా శాఖ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో కుటుంబ డిజిటల్ కార్డుల కోసం దరఖాస్తు కోరలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్. చౌహాన్ ప్రకటన విడుదల చేశారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

ప్రపంచంలోనే 4వ అతి పెద్ద వాయు సేన మనది?!

(08 అక్టోబర్ "భారత వైమానిక దళ దినోత్సవం" సందర్భంగా)

అనుక్షణం దేశ సరిహద్దు రక్షణలో అసాధారణ సేవలను అందిస్తున్న భారత వాయు సేన లేదా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) వ్యవస్థాపక దినోత్సవాన్ని 08 అక్టోబర్ 1932 నుంచి ప్రతి ఏట 08 అక్టోబర్‌న ఘనంగా పాటించడం ఆనవాయితీగా మారింది. దేశ సరిహద్దుల్లో భూతల సేనగా ఆర్మీ, గగన సేనగా వాయు సేన, సముద్ర జలాలపై నావికా సేన అనితరసాధ్యమైన దేశ భద్రతా విధుల్లో నిమగ్నమై, ప్రపంచ దేశాల రక్షణ దళాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ప్రతి ఏట 15 జనవరిన "ఇండియన్ ఆర్మీ డే", 04 డిసెంబర్‌న "ఇండియన్ నావీ డే", 07 డిసెంబర్‌న "ఇండియన్ ఆర్మెడ్ ఫోర్సెస్ డే"లను పాటించడం అనాదిగా జరుగుతున్నది. ప్రపంచ దేశాల్లో అతి శక్తివంతమైన రక్షణ వ్యవస్థలు కలలిగిన అతి కొద్ది దేశాల్లో భారత్ ఒకటిగా తన సత్తాను పలుమార్లు రుజువు చేసుకుంది. భారత ద్వీపకల్పంలో మూడు వైపుల సముద్ర జలాలు, ఉత్తరాన హిమాలయ పర్వతాలు సహజ రక్షణ గోడలుగా ఉండడం మన భౌగోళిక సహజ అనుకూలతలుగా చెప్పవచ్చు. 1950లో వాయు సేనలో ఉన్న "రాయల్ ఏయిర్ ఫోర్స్" పేరును తొలగించి "ఇండియన్ ఏయిర్ ఫోర్స్"గా నామకరణం చేశారు.

వైమానిక దళ సాఫల్యతలు:

1933లో మన వాయు సేనలో తొలి ఐఏఎఫ్ యుద్ధ విమానం చేరింది. మన వాయుసేన తొలిసారిగా వజిరిస్థాన్ పోరులో పాల్గొనడం, 2వ ప్రపంచ యుద్ధంలో (1939-45) సహితం తన సత్తాను చాటడం జరిగింది. దేశ లరిహద్దు గగన సీమల్లో గస్తీలు, ప్రకృతి వైపరీత్యాల సందర్భాల్లో పౌర రక్షణ సేవలు నిరంతరం నిర్వహిస్తున్న వాయు సేన తన నిబద్ధతను పలు మార్లు నిరూపణ చేసింది. భారత త్రివిధ దళాల్లో ఒకటైన వాయు సేన, వాయు వేగంతో దేశ భద్రత వలయంలో నిమగ్నమై, అత్యాధునిక ఆయుధ సంపత్తితో ఇరుగు పొరుగు దేశాల చెడు చూపులను పసిగడుతూ, అపార శక్తివంతమైనదిగా తనదైన సమాధానాలను ఇస్తున్నది. మన వాయు సేన పాల్గొన్న ముఖ్య యుద్ధాల్లో 1962లో ఇండో-చైనా యుద్ధం, 1988లో ఆపరేషన్ కాక్టస్, 1961/1999లో ఆపరేషన్ విజయ్, 1999లో కార్గిల్ వార్, 1947/1965/1971/1999లో ఇండో-పాక్ యుద్ధం, 1960-65లో కాంగో క్రయసిస్, 1987లో ఆపరేషన్ పూమలై, 1987లో ఆపరేషన్ పవన్, 1984లో ఆపరేషన్ మేఘధూత్, 1961లో గోవా దండయాత్ర లాంటి ప్రముఖమైనవి మన వాయు సేన శక్తిని ఏకరువు పెడుతున్నాయి.

4వ అత్యంత శక్తివంతమైన భారత వాయు సేన:

అమెరికా, రష్యా, చైనా తరువాత అత్యంత శక్తివంతమైన వాయు సేనగా భారత్‌కు గుర్తింపు ఉంది. ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ చొరవతో 1948లో ఏర్పడిన అతి పెద్ద ప్రభుత్వరంగ సంస్థగా హిందుస్థానీ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు పేరుంది. భగవద్గీత నుంచి తీసుకున్న "టచింగ్ ది స్కై విత్ గ్లోరీ (కీర్తితో గగనాన్ని తాకండి)" అనే నినాదంతో సేవలందిస్తున్న భారత వాయు సేనలో 7 కమాండ్స్ ఉన్నాయి. మన వాయు సేనలో 1,70,576 అత్యాధునిక శిక్షణ పొందిన సైనిక/సహాయ సిబ్బంది, 1,40,000 రిజర్వ్ బలగాలు, 1,500 ఏయిర్ క్రాఫ్టులతో పటిష్ట సంస్థగా తనదైన ముద్రను కలిగి ఉంది. భారత వాయు సేన దినోత్సవాల్లో భాగంగా వాయు సేన బల ప్రదర్శనగా ఏయిర్ షోలు, పరేడ్లు, యువతను రక్షణ రంగాల్లోకి ఆకర్షించే ప్రదర్శనలు, అమర జవాన్లకు నివాళులు అర్పించడం లాంటి పలు కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. మన వాయు సేనను శక్తివంతం చేస్తున్న మిగ్-27 విమానాలు, సుఖోయ్/హెచ్ఎఎల్/తేజాస్/జాగ్వార్/అపాచే/గజరాజ్/సి-30ఎంకెఐ/మిరాజ్-2000/మిగ్-29/మిగ్-21 యుద్ధ విమానాలు, బోయింగ్ 707, ధ్రువ్/చేతక్/చిరుత/ఎంఐ లాంటి పలు హెలీకాప్టర్స్, క్షిపణులు, రాఫెల్ యుద్ధ విమానాలు లాంటి అనేక అత్యాధునిక ఆయుధ సంపత్తి ఉండడం గర్వకారణం. దేశ స్వాతంత్ర్యానంతరం చైనాతో ఒకటి, పాకిస్థాన్‌తో 4 యుద్ధాల్లో మన వాయు సేన తన బలాన్ని రుజువు చేసుకుంది.

ఐఏఎఫ్ అమ్ములపొదిలో..:

భారత రాష్ట్రపతి సుప్రీమ్ కామాండర్‌గా సేవలందిస్తున్న మన వాయు సేన ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్నది. భారతవాయు సేన ప్రధాన అధికారిగా ఛీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ నాయకత్వంలో 7 కమాండ్స్, 47 వింగ్స్, 19 ఫార్వర్డ్ బేస్ సపోర్ట్ యూనిట్స్ సేవలు అందిస్తున్నాయి. సెంట్రల్ ఎయిర్ కమాండ్-అలహాబాదు, ఈస్టర్న్ కమాండ్-షిల్లాంగ్, సదరన్ కమాండ్-తిరువనంతపురం, సౌత్ వెస్టర్న్ కమాండ్-గాంధీనగర్, వెస్టర్న్ కమాండ్-న్యూఢిల్లీ, ట్రేయినింగ్ కమాండ్-బెంగుళూరు, మేటెనెన్స్ కమాండ్-నాగపూర్ కేంద్రాలుగా సేవలు అందిస్తున్నాయి. హైదరాబాదులో ఎయిర్‌ఫోర్స్ అకాడమీ ద్వారా ప్రాథమిక వైమానిక శిక్షణలు ఇవ్వబడుతున్నాయి. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంగా కూడా వాయు సేన సేవలు అందించడం హర్షదాయకం.

అసాధారణ గగన సీమ ధీరత్వం:

చైనా, పాకిస్థాన్ లాంటి భారత సరిహద్దు దేశాల వక్రబుద్ధుల ఎత్తుగడలను చిత్తు చేయడానికి మన త్రివిధ దళాలు నిత్యం సరిహద్దుల్లో అభేద్యమైన కంచెలుగా నిలుస్తూ,ధీటైనా సమాధానాలను ఇస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో ఏ రెండు దేశాల మధ్య యుద్ధం జరిగినా క్షణాల్లో అత్యాధునిక వాయు సేన దాడులు మాత్రమే గెలుపోటములను నిర్ణయించే స్థాయి ఉన్నది. మన వాయు సేన పాకిస్థానీ ఉగ్ర మూకలపై నిర్వహించిన మెరుపు సర్జికల్ స్ట్రైక్ ఆపరేషన్, వింగ్ కమాండర్ అభినందన్ వర్థమాన్ ధైర్యసాహసాల వార్తలు మన మదిలో పదిలంగా ఉన్నాయి. అపార ధైర్యసాహసాలకు, వీరత్వ ప్రదర్శనలకు పేరొందిన మన త్రివిధ దళాలు దేశాన్ని అనునిత్యం కంటికి రెప్పలా కాపాడుతూ, మన సార్వభౌమత్వాన్ని సగర్వంగా నిలుపుతున్నాయి.

వాయు సేన దినోత్సవం సాక్షిగా మన ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నావల్ ఫోర్స్ కలిసి ఏర్పడిన త్రివిధ దళాలు సమర్థవంతమైన సమన్వయంతో దేశ భద్రత, సమగ్రత, సమైక్యత సాధనలో ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. మన రక్షక బలగాలకు మనో ధైర్యానిస్తూ, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ "జై జవాన్" అంటూ నిత్యం నినదిద్దాం. భారత వాయు సేన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేద్దాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ'

ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1635 మందికి నియామక పత్రాలు అందజేసిన సిఎం

హైదరాబాద్ అక్టోబర్ 7(ఎక్స్ ప్రెస్ న్యూస్);: గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని సంవత్సరాలకొద్దీ సాగదీసిందని, నోటిఫికేషన్ దశలోనే కొన్నేళ్లపాటు ఉంచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1635 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు పొందినవారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసే విధంగా చేశామన్నారు రేవంత్ రెడ్డి. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే?పదేళ్ల దుర్మార్గం మరో వైపు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం అనే ముసుగులో కెసిఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారన్నారు. మూసీ నిర్వాసితులకు మంచి స్థలంలో ఆశ్రయం కల్పిస్తామన్నారు. 2014లో బిఆర్ఎస్ ఖాతాలో ఉన్నదెంత? ఇప్పుడున్నదెంత? అని నిలదీశారు. బిఆర్ఎస్ ఖాతాలోకి వందల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

ఒకవేళ నా డిమాండ్లు నెరవేరిస్తే బిజెపికి ప్రచారం చేస్తా: కేజ్రీవాల్

న్యూఢిల్లీ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి అనూహ్య సవాలు విసిరారుశంలో ఎన్ డిఏ పాలిత ప్రాంతాలంతటా ఉచిత విద్యుత్తు అందించేట్లయితే బిజెపి తరఫును, బిజెపికి మద్దతుగా ప్రచారం చేస్తానన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని బిజెపి ఉచిత విద్యుత్తు ఇస్తే తప్పక బిజెపికి ప్రచారం చేస్తానని స్పష్టం చేశారు."పదేళ్లలో పదవిలో ఉన్నప్పటికీ ప్రధాని ఏమీ చేయలేదని ప్రజలు అంటున్నారు. ఆయన ఇప్పుడైనా, గత ఏడాదైనా ఏదైనా చేసి ఉన్నట్లయితే ఆయన ఏదో చేశారని ప్రజలు చెప్పేవారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీలో ఎన్నికలు జరుగనున్నాయి. 22 రాష్ట్రాల్లో విద్యుత్తును ఉచితం చేయమని నేనాయనను అడుగుతున్నాను. అలా చేసినట్లయితే నేను ఆయనకు మద్దతుగా ప్రచారం చేస్తాను అని ఢిల్లీలోని ఛత్రసల్ స్టేడియంలో జరిగిన 'జనతా కీ అదాలత్' కార్యక్రమంలో ఆయన చెప్పారు. "డబుల్ ఇంజన్ ప్రభుత్వం అంటే డబుల్ లూట్; డబుల్ కర్రప్షన్" అని కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి ఘోరంగా తయారవుతోందని అన్నారు. 1990 దశకంలో ముంబైలో అండర్ వరల్డ్ రాజ్యమేలినట్లుగా నేడు ఢిల్లీలో పరిస్థితి ఉందన్నారు. "ప్రతి రోజూ బుల్లెట్లు పేలుతున్నాయి. నేరాలు పెరిగిపోతున్నాయి. ఢిల్లీ ప్రభుత్వంని పనిచేయనివ్వకుండా బిజెపి బిజీగా ఉంది. మేము మహిళలను రక్షించేందుకు బస్ మార్షల్స్ ను ప్రవేశపెట్టాము. కానీ వారు దాన్నికూడా ఆపేశారు" అని కేజ్రీవాల్ వివరించారు.కాగా. తాను జైలులో ఉన్నప్పుడు తనను బాధపెట్టారని అన్నారు. దాంతో తనకు ఆరోగ్య సమస్యలు తీవ్రమైనాయన్నారు. "జైలులో నాకు ఇన్సులిన్ సరఫరా ఆపేశారు. నా కిడ్నీలు పనిచేయకుండా పోయేవి. నేను చనిపోయి ఉండేవాడిని" అన్నారు. అయితే ఆయన సెప్టెంబర్ 13 సుప్రీంకోర్టు ఉత్తర్వు మేరకు బెయిల్ పై విడుదలయ్యారు.

భోపాల్ ఫ్యాక్టరీలో నుంచి రూ. 1814 కోట్లు విలువ చేసే మెఫెడ్రోన్ డ్రగ్స్‌స్వాధీనం

భోపాల్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మధ్య ప్రదేశ్ రాజధాని భోపాల్ శివార్లలో ఒక ఫ్యాక్టరీలో నుంచి రూ. 1814 కోట్లు విలువ చేసే మెఫెడ్రోన్ (ఎండి) డ్రగ్‌ను, దాని ముడి వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు, ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆదివారం అధికారులు వెల్లడించారు. భోపాల్ సమీపంలోని బాగ్రోడా పారిశ్రామిక వాడలో గల ఫ్యాక్టరీలో గుజరాత్ ఉగ్రవాద నిరోధక బృందం (ఎటిఎస్), ఢిల్లీ మాదకద్రవ్యాల నియంత్రణ మండలి (ఎన్‌సిబి) సంయుక్తంగా నిర్వహించిన దాడి, సోదా కార్యక్రమంలో ఘన. ద్రవ రూపాల్లో 907.09 కిల్లో మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలియజేశారు. గుజరాత్ ఎటిఎస్ గుట్టు రట్టు చేసిన అతిపెద్ద అక్రమ ఫ్యాక్టరీ ఇదే. ఆ యూనిట్‌కు రోజుకు 25 కిలోల ఎండిని ఉత్పత్తి చేయగల సామర్థం ఉందని ఎటిఎస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. తాము దాడి జరిపినప్పుడు భారీ పరిమాణంలో డ్రగ్ తయారీ ప్రక్రియ సాగుతోందని ఎటిఎస్ ఆ ప్రకటనలో తెలిపింది.అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ. 1814.18 కోట్లు విలువ చేసే 907.09 కిలోల మెఫెడ్రోన్‌ను ఘన, ద్రవ రూపాల్లో అధికారులు ఆ ఆపరేషన్‌లో స్వాధీనం చేసుకున్నారని ఎటిఎస్ తెలియజేసింది. దాడిలో ఇద్దరు వ్యక్తులు అమిత్ చతుర్వేది (57), సన్నాల్ ప్రకాశ్ బనె (40)లను అరెస్టు చేసినట్లు ఎటిఎస్ తెలిపింది. 2017లో మహారాష్ట్రలోని అంబోలిలో ఒక ఎండి డ్రగ్ స్వాధీనం కేసులో బనె అరెస్టయి, జైలులో ఐదు సంవత్సరాలు గడిపినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. 'తన విడుదల తరువాత అతను గణనీయంగా ఆర్థిక లాభాలు ఆర్జించేందుకు ఎండిని అక్రమంగా తయారుచేసి విక్రయించేందుకు సహ నిందితుడు చతుర్వేది తో కుమ్మక్కయ్యాడు, భోపాల్ శివార్లలో ఒక ఫ్యాక్టరీని అద్దెకు తీసుకోవాలని వారు నిర్ణయించుకున్నారు' అని ఎటిఎస్ వివరించింది. వారు ఆరేడు నెలల క్రితం ఫ్యాక్టరీని అద్దెకు తీసుకున్నారని ఎటిఎస్ తెలిపింది.మూడు నాలుగు నెలల క్రితం వారు ముడి వస్తువులు, పరికరాలు సేకరించి ఎండి తయారీని, విక్రయాన్ని ప్రారంభించారని ఎటిఎస్ తెలిపింది. దాడి చేసినప్పుడు నిషిద్ధ డ్రగ్‌తో పాటు గ్రైండర్లు, మోటార్లు, గ్లాస్ ఫ్లాస్క్‌లు, హీటర్లు, ఇతర సాధనాలు సహా ఎండి తయారీకి ఉపయోగించే రసాయనాలతో సహా సుమారు 5000 కిల్లో ముడి వస్తువులను కనుగొన్నట్లు ఎటిఎస్ తెలియజేసింది.

హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సమీక్ష ప్రారంభం..

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : కేంద్రహోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలతో సమీక్ష ప్రారంభమైంది. ఈ సమావేశానికి బీహార్, ఛత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు హాజరవ్వగా.. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు రాలేదు.

ఏపీ తరఫున హోంమంత్రి అనిత, సీఎస్ నీరభ్ ప్రసాద్, డీజీపీ హాజరయ్యారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి హాజరయ్యారు. ఈ సమావేశంలో సీఎంలతో పాటు సంబంధిత శాఖ కేంద్ర అధికారులు కూడా ఉన్నారు. 2026 నాటికి ఆయా రాష్ట్రాల్లో నక్సలిజాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ఈ సమీక్ష జరుగుతోంది.



'హైడ్రా' చట్ట బద్ధతపై ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హర్షం

– రేవంత్ సర్కార్ కు కౌన్సిల్ పూర్తి సంఘీభావం.
–మూసినది వెంబడి స్కూల్ పిల్లల ఆట స్థలాలు కేటాయించాలి.
–హైడ్రా పై రాజకీయ ప్రేరేపిత అడ్డంకులు సృష్టించవద్దు.
–పర్యావరణాన్ని కాపాడుకోవడంప్రతిఒక్కరి బాధ్యత.
–రాజకీయ పార్టీలు –ప్రజలకు ఎన్విరాన్మెంట్...కౌన్సిల్ విజ్ఞప్తి.

హైదరాబాద్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); చెరువులు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం "హైడ్రా" ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం, దానికి చట్ట బద్ధత కోసం తీసుకొచ్చిన ఆర్డినేన్స్ ను గవర్నర్ ఏమోదించడంపై "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" హర్షం వ్యక్తం చేసింది. గవర్నర్ లేవనెత్తిన పలు అనుమానాలను నివృత్తి చేసి ఆర్డినేన్స్ ఆమోదం నేపథ్యంలో కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య ఆదివారం బాగ్ లింగంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాలుగా పర్యావరణ ఉద్యమకారులు, ప్రేమికులు ఆశించిన చెరువుల సంరక్షణకు రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రా తీసుకురావడం అత్యంత సంతోషకరమన్నారు. మానవ జీవనాన్ని నిర్దేశించే ప్రకృతి చెరువుల దురాక్రమణతో మనుగడ కోల్పోయే ప్రమాదం నెలకొందన్నారు. దశాబ్దాలుగా జరిగిన ప్రకృతి హననాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ద్వారా ఆపే ప్రయత్నం చేస్తుంటే కొందరు రాజకీయ ప్రేరేపితులు అడ్డుకోవడం బాధాకరమన్నారు. చెరువులు కాపాడుకోవాల్సిన బాధ్యత ఒక్క అధికార పార్టీది మాత్రమే కాదన్నారు. రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికోసం హైడ్రాను అడ్డుకోవద్దని, హైడ్రా కూల్చివేతల కారణంగా నిజమైన పేదలు, బాధితులు ఉంటే వారికోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని రంగయ్య హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క మూసీ నిర్వాసిత కుటుంబానికి కూడా ఇబ్బంది రానీయమన్న హామీ ని పార్టీలు, హైడ్రా వ్యతిరేకులు గుర్తించాలన్నారు. హైదరాబాద్ మహా నగర కళ్యాణం కోసం అందివచ్చిన హైడ్రా రానున్న కాలంలో పర్యావరణ పరిరక్షణలో కీలకం కానుందని ఆయన పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ, చెరువుల ప్రక్షాళన మహానగరాన్ని కాలుష్యానికి దూరంగా ప్రపంచ నగర వరుసలో తొలి స్థానంలో నిలబెట్టే అవకాశాన్ని హైడ్రా వ్యతిరేకులు మరువద్దని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా వ్యవస్థ మనుగడ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ "హైడ్రా" వ్యవస్థ ఒక అద్భుతంగా కౌన్సిల్ అధ్యక్షులు అభివర్ణించారు. కొందరి వ్యాపారం కోసం జరుగుతున్న పర్యావరణాన్ని నాశనాన్ని ఇక నైనా ఆపక పోతే భావితరాలు క్షమించవని, ఆ భావితరాల్లో మన వారసులు కూడా ఉంటారన్న నిజాన్ని మరువద్దని ఏ ఒక్కరూ మరువరాదని కోరారు. అంతేగాకుండా ప్రభుత్వం మూసీ నది సుందరీకరణలో మూసి ఒడ్డున నగర విద్యార్థులకు కావలసిన ఆటస్థలాలు, సామాన్య జనం సేద తీరేందుకు అవసరమైన పార్కులు తగిన స్థాయిలో కేటాయింపు జరపాల్సిన అవసరాన్ని మరువకూడదని సర్కార్ కు ఈ సందర్భంగా రంగయ్య విజ్ఞప్తి చేశారు.

ఆ మాజీ మేయర్ అడుగులు టీడీపీ వైపు..

హైదరాబాద్, అక్టోబర్ 7 : మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి మనమరాలు ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు వివాహం త్వరలో జరగనుంది.

ఈ నేపథ్యం లో ఆహ్వాన పత్రికను చంద్రబాబుకు ఇచ్చారు మల్లారెడ్డి , మర్రి రాజశేఖర్ రెడ్డి. తీగల కృష్ణారెడ్డిలు .

నేటి ఉదయం హైదారాబాద్ లోని చంద్రబాబు నివాసానికి హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తో కలిసి మల్లారెడ్డి , మర్రి వెళ్లారు. వివాహానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను ఇచ్చారు మల్లారెడ్డి.

.అనంతరం మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి , మర్రి రాజశేఖర్ రెడ్డి, తీగల కృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు తో దాదాపు గంట పాటు సమావేశం అయ్యారు .

ఆ తర్వాత తీగల కృష్ణారెడ్డి మీడియా తో మాట్లాడుతూ. త్వరలో టీడీపీలో చేరతానని అన్నారు.. టీడీపీ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని అన్నారు . తెలంగాణలో టీడీపీకి చాలా మంది అభిమానులు ఉన్నారనీ కొందరు ఎంఎల్ఏ కూడా టీడీపీ లు చేరనున్నారని చెప్పారు. .. తెలంగాణలో టీడీపీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామన్నారు.

భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ స్వీకరణను ప్రారంభించిన టీటీడీ..

తిరుపతి, అక్టోబర్ 7 : తిరుమల భక్తులకు గుడ్ న్యూస్.. ఫీడ్ బ్యాక్ స్వీకరణను ప్రారంభించింది టీటీడీ పాలక మండలి. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ స్వీకరణ ప్రారంభించింది టీటీడీ పాలక మండలి. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ స్వీకరణకు స్వయంగా రంగంలోకి దిగిన ఇఓ శ్యామలరావు.. ఈ కార్యక్రామానికి శ్రీకారం చుట్టారు. గ్యాలరీలో వేచివున్న భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు ఇఓ.

ఫీడ్ బ్యాక్ స్వీకరణ కార్యక్రమాన్ని నిరంతరం ప్రకియగా కొనసాగిస్తామని ప్రకటించింది టీటీడీ పాలక మండలి. కాగా, తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. తిరుమల వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని కంపార్టుమెంట్లని పూర్తిగా నిండిపోయ్యి వెలుపల క్యూ లైనులో వేచివున్నారు భక్తులు. ఈ తరుసంలోనే.. టోకెన్ లేని భక్తులకు తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. దీంతో 86859 మంది భక్తులు..నిన్న శ్రీవారిని దర్శించుకున్నారు.

విజయదశమి ఏర్పాట్లను పరిశీలించిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నిర్మల్ జిల్లా కేంద్రంలో విజయదశమి ఏర్పాట్లను బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో దసరా ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యవేక్షించారు.నిర్మల్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు తరలి రానున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.ఈ మేరకు మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బీజేపీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మహాచండీదేవి అలంకారంలో దుర్గమ్మ అనుగ్రహం..

విజయవాడ, అక్టోబర్ 7 : ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు మహాచండీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిస్తున్నారు.

దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణకు మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి త్రిశక్తి స్వరూపిణిగా శ్రీ మహాచండీ అమ్మవారు ఉద్భవించారు. శ్రీ చండీ అమ్మవారిలో అనేక మంది దేవతలు కొలువై ఉన్నారు. శ్రీ మహాచండీ అనుగ్రహంతో విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారడంతో పాటు ఏ కోరికలతో ప్రార్థిస్తామో అవన్నీ సత్వరమే లభిస్తాయనేది భక్తజనుల నమ్మకం. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

క్వాంబియంట్ గ్లోబల్ గ్రేస్ ఆద్వర్యంలో 10 కే క్యాన్సర్ రన్

పరుగును జెండా ఊపి ప్రారంభించారు జెన్నిఫర్ లార్సన్, వీసీ సజ్జనార్ , డాక్టర్ బ్రాత్ ఎస్ ఫిషర్

విజేతలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బహుమతులు ప్రధానం

నేను రోజూ 10 కి.మీ.లు పరిగెత్తుతాను. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 07, (ఎక్స్ ప్రెస్ న్యూస్); క్వాంబియంట్ గ్లోబల్ గ్రేస్ 2024క్యాన్సర్ రన్ ను ప్రారంబించింది. ఈ రన్ను గచ్చి బౌలీ స్టేడియం లో జెన్నిఫర్ లార్సన్, వీసీ సజ్జనార్ , డాక్టర్ బ్రాత్ ఎస్ ఫిషర్ పరుగును జెండా ఊపి ప్రారంభించారు. ఈ పరుగులో 20,000 మంది పాల్గొన్నారు బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరైనారు.అంతకుముందు ఓఐ జెన్నిఫర్ లార్సన్, కాన్సులర్ జనరల్ జూ కాన్సులేట్, ఊఎట; శ్రీ వీసీ. సజ్జనార్, ఎఖా, ఓఆయాఖీఅ మరియు డాక్టర్ బార్ట్ ూ. ఫిషర్, చైర్మన్, గివ్ లైఫ్ ఫౌండేషన్ 10ఐ, 5ఐ మరియు 2ఐ రన్, మూడు వేర్వేరు విభాగాల పరుగులను జెండా ఊపి ప్రారంభించారు. పరుగు లో మొత్తం 20 వేల మంది పాల్గొన్నారు.

అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇతర అతిథులతో కలిసి "క్వాంబియంట్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్-2024" విజేతలకు బహుమతులు అందజేశా రు.పురుషుల 10ఐ విభాగంలో, మోహిత్ చౌదరి 33.22 నిమిషాల్లో 10ఐ పరుగును పూర్తి చేసి రూ. 12,500/- ప్రైజ్ మనీని సంపాదించి మొదటి స్థానంలో నిలిచాడు. బోడుపల్లి రమేష్ 34.15 నిమిషాల్లో పరుగు పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచి రూ.7500/- ప్రైజ్ మనీ, రవేష్ చంద్ర 34.15 నిమిషాల్లో పరుగు పూర్తి చేసి తృతీయ స్థానంలో నిలిచి రూ.5000/- ప్రైజ్ మనీని కైవసం చేసుకున్నారు.మహిళల 10కే రన్ విభాగంలో ఉమ 40.41 నిమిషాల్లో, మహేశ్వరి 42.45 నిమిషాల్లో, రాజేశ్వరి 43.58 నిమిషాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి వరుసగా రూ.12,500/-, 7,500/- మరియు 5000/- ప్రైజ్ మనీ కైవసం చేస్తున్నారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, డాక్టర్ చినబాబు పేదలకు ఉచితంగా కేన్సర్ పరీక్షలు నిర్వహించి ఆదుకుంటున్నారని అభినందించారు. ఇది మంచి సేవ. హైదరాబాద్ ఈవెంట్లో 20,000 మంది పాల్గొన్నారని, ఇది క్యాన్సర్ అవేర్నెస్ పరుగులకు సంబంధించినంతవరకు భారతదేశంలోనే అతిపెద్దదని గమనించడానికి నేను సంతోషిస్తున్నాను. అలాగే, ఇది 130 దేశాలలో భౌతిక మరియు వర్చువల్ రెండింటిలో ద్వంద్వ మోడ్లో నిర్వహించబడుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన రన్ అని గమనించడానికి నేను సంతోషిస్తున్నాను మరియు ఇందులో లక్ష మందికి పైగా పాల్గొంటున్నారు అని తెలిపారు .

విశాఖ ఉక్కు కాపాడుకుందాం : డిప్యూటీ సీఎం పవన్

అమరావతి, అక్టోబర్ 7 : '32 మంది బలిదానాలు, 16 వేల మంది నిర్వాసితుల త్యాగాలు, 24 వేల ఎకరాలు భూ సేకరణతో ఏర్పాటైన పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్. ఈ పరిశ్రమ కోసం అంతమంది చేసిన త్యాగాలను ఎవరూ మరచిపోకూడదు. వారి త్యాగాలతో ఏర్పడిన పరిశ్రమను కాపాడుకోవాలనే భావోద్వేగం ప్లాంట్లో పనిచేసే ప్రతి ఒక్కరితోపాటు కార్మిక, ఉద్యోగ సంఘాల నేతల్లో కూడా ఉండాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

ఈ పరిశ్రమను కాపాడుకొనేందుకు కార్మికులు, ఉద్యోగులు, భూ నిర్వాసితులు తెలియచేసిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఆదివారం సాయంత్రం విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించిన వివిధ కార్మిక సంఘాలు, ఉక్కు పరిరక్షణ సంఘాల ప్రతినిధులు పవన్ కళ్యాణ్తో సమావేశమయ్యారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ కాకుండా కాపాడాలని కోరారు. 12,500 మంది ఉద్యోగులు, 14 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని, వారికి కొద్ది నెలలుగా అలవెన్సులు కూడా అందటం లేదని తెలిపారు.

ఆ రోజే అందరూ కలసి వచ్చి ఉంటే..

పవన్ కళ్యాణ్ స్పందిస్తూ "పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ బతకాలని కోరుకొనేవాడిని. అలాగే సహకార విధానంలో ఉన్నవి నిలబడాలని ఆకాంక్షిస్తాను. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయాలనే ప్రతిపాదన వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్ళి మాట్లాడాము.

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాని కలిసి ఎన్ని త్యాగాలు, పోరాటాలతో ఈ పరిశ్రమ ఏర్పాటైందో తెలిపాము. విశాఖ స్టీల్ ప్లాంట్ దగ్గర సభ నిర్వహించి ఉద్యోగ, కార్మిక సంఘాలు అన్నీ ఒక తాటిపైకి వచ్చి అఖిల పక్షంతో కేంద్రం దగ్గరకు వెళ్ళి విజ్ఞాపన ఇద్దాము అని చెబితే ఎవరూ ముందుకు రాలేదు.

ఆ రోజే అందరూ కలసి వచ్చి ఉంటే ఇప్పుడు ఇంత ఆందోళన చెందాల్సి ఉండేది కాదు. ప్రస్తుతం మీ ఆందోళనను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తాము. విశాఖ ఉక్కును నిలబెట్టుకొనేందుకు కార్మిక, ఉద్యోగ సంఘాల తరఫున మీరు చేసే ప్రతిపాదనలు వివరించాలి.

అదేవిధంగా మన వైపు నుంచి ఉన్న ఇబ్బందులను కూడా మనం తెలుసుకొని సరిదిద్దుకోవాలి" అని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసే వివరాలపై వారితో చర్చించి నివేదికను రూపొందించారు. ఈ సందర్భంగా డ్రెడ్జింగ్ కార్పొరేషన్ను ప్రయివేటీకరణ కాకుండా ఎలా కాపాడింది వివరించారు.

స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామన్నారా..

ఈ సందర్భంగా చర్చల్లో పవన్ కళ్యాణ్ కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడుతూ 'నాటి ముఖ్యమంత్రి విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామని మీ ముందు ప్రతిపాదించిన మాట నిజమేనా?' అని అడిగారు. ఆ ప్రతిపాదన వాస్తవమే అని ఆ నేతలు తెలిపారు.

ప్రతిపాదనలివే..

విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ఉన్న ముఖ్య ప్రతిపాదనలపై కార్మిక సంఘాల నేతలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. ఈ సందర్భంగా 4 ముఖ్య ప్రతిపాదనలను తెలిపారు.

విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలి. వర్కింగ్ క్యాపిటల్ సమకూర్చాలి. లేదా

సెయిల్లో విలీనం చేయడం. లేదా

ఎన్ఎండీసీ, నగర్ నార్ స్టీల్స్లో విశాక ఉక్కును విలీనం చేయాలి.

నాన్ స్ట్రాటజిక్ ప్లాన్ నుంచి స్ట్రాటజిక్ ప్లాన్ పరిధిలోకి విశాఖ ఉక్కును తీసుకోవాలి.

సమావేశంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఐఎన్టీయూసీ, బీఎంఎస్, సీఐటీయూ, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్, టీఎన్టీయూసీ, డీఎస్యూ, యూఎస్ఈ, వీఎంఎస్ యూనియన్, యూత్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ- ప్రతినిధులు, జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, భీమిలి పార్టీ ఇన్చార్జ్ పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన ఆగదు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టును సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో మూసీ నది పరీవాహక ప్రాంతం బఫర్ జోన్ లో ఉన్న ఇళ్లను తొలగిస్తోంది. ఈ నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని, మూసీ మురికిని వదిలిస్తామని స్పష్టం చేశారు. మూసీ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు."కేసీఆర్ కుటుంబం ఇప్పుడు పేదలను రెచ్చగొడుతోంది, కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏనాడైనా పేద ప్రజల కోసం ఏమైనా చేశారా?" అని రేవంత్ రెడ్డి నిలదీశారు. అనవసర విమర్శలు పక్కనబెట్టి, మూసీ నిర్వాసితులను ఆదుకునేందుకు సలహాలు ఇవ్వండి" అని విపక్షాలకు సూచించారు.

చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించండి

-మీకేమీ అపరిమిత అధికారాలు లేవు అని గుర్తుచేస్తున్నా

-కూల్చివేతలపై ఇస్తున్న నోటీసులు ప్రజల కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి.

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.

హైదరాబాద్, అక్టోబర్ 7 : అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పేదల అభ్యున్నతే లక్ష్యంగా కొట్లాడే వ్యక్తిని నేను. హైడ్రాసంస్థకు, హైదరాబాద్ ముంపు గురికాకుండా చూసేందుకు, మూసీ ప్రక్షాళనకు, మూసీను కొబ్బరినీళ్లలా చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్ కాపాడడానికి, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈతకొట్టేల చెరువులు తయారు చేయడానికి నేను వ్యతిరేకం కాదు. చెరువు కన్నతల్లి లాంటిది. కానీ హైదరాబాద్ లో ఉన్న ఏ చెరువు కూడా పక్షులు, చేపలకు నిలయంలా లేదు. కన్నతల్లి లాంటి ప్రేమను పంచి పాలలాంటి నీళ్లను ఇచ్చి జీవం పోసిన చెరువు ఇప్పుడు భూగర్భంలో విషాన్ని నింపుతుంది. దుర్వాసననిస్తుంది. చుట్టుపక్కల ప్రజల రోగాలకు నిలయమైంది. ముందు ఈ చెరువుల్లో దుర్గంధాన్ని తొలగించండి. అది చేయకుండా 40 ఏళ్ళక్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమతించిన లే అవుట్ లలో ఇల్లు కట్టుకున్న నిరుపేదప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ మీరు చేస్తున్న అడ్డగోలు కూల్చివేతలను వ్యతిరేకిస్తున్నాం. గొల్లున ఏడుస్తునా, కాళ్ళమీద పడ్డా వదిలిపెట్టలేదు. వారు కడుపుకాలి మాట్లాడుతున్నారు డబ్బులు ఇస్తే కాదు. పేదల చిరకాల స్వప్నం ఇల్లు. దొంగలలాగా దాడి చేసి మీరు చేస్తున్న కూల్చివేతలు, ఇస్తున్న నోటీసులు ప్రజల కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించండి. మీకేమీ అపరిమిత అధికారాలు లేవు అని గుర్తుచేస్తున్నా. పేదలను ఇబ్బంది పెట్టడానికి కాదు మీకు అధికారం ఇచ్చింది.

పేదల పక్షాన కొట్లడడం నా కర్తవ్యం.

పదేళ్ళున్న కేసీఆర్ మూసీ ప్రక్షాళన చేస్తానని చేయలేదు. మీరు మూసీ ప్రక్షాళన చేస్తానంటే అడ్డుకోము. పట్టాభూములను కొనుక్కొని ఇల్లు కట్టుకొని ఉంటున్న వారిని బఫర్ జోన్ పేరుతో అక్రమంగా కట్టుకొని ఉంటున్నారని చిత్రీకరించడం దుర్మార్గం. పిడికెడు అక్రమ ఇళ్లను బూచిగా చూపి కోట్ల విలువ చేసే ఇళ్లను కూలగొడుతున్నారు. ఛీ-ఛీ అని రాస్తున్నారు. వనిగిరి కాలనీ, మారుతినగర్, చైతన్య పురి, ప్రజయ్ ఇంజనీరింగ్ సిండికేట్ లాంటి అపార్ట్మెంట్స్ అన్నీ తిరిగివచ్చాం. మేము ప్రజల మధ్య ఉన్నాం. మీకు తిరిగి చూసే టైం లేదు. తిరిగి చూసి.. వారి ఆక్రందనాలను ఆవిష్కరించే మమ్ముల్ని కాలకేయులుగా పోలుస్తున్నారు. ఇదేనా మీ భాష మీ సంస్కారం.బ్యూటిఫికేషన్ పేరిట మాల్స్ కట్టి పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తావా ? మూసీ ప్రక్షాళనకి మీ యాక్షన్ ప్లాన్ ఏంటి? డీపీఆర్ ఉందా? ఇళ్ళు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏంటి ? కోట్లవిలువ చేసే ఇల్లు తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తా అంటే ఎలా? సబర్మతి నది ప్రక్షాళనకి 2 వేల కోట్లు, నమోగంగ ప్రాజెక్ట్ కి 12 ఏళ్లలో 22వేల కోట్లు ఖర్చు పెడితే మూసీ ప్రక్షాళనకు లక్షా 50 వేల కోట్లు ఎందుకు ఖర్చు అవుతున్నాయి? ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు ? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.చెరువుల ఈఐ, బఫర్ జోన్ నిర్ధారించకుండ కూల్చివేతలు ఎలా చేస్తారు. పట్టా భూముల్లో ఇళ్ళు కట్టుకున్నవారికి ప్రత్యామ్నాయం ఏం చూపిస్తారు ప్రకటించండి. మీరు చేస్తున్న పనులు హైదరాబాద్ భవిష్యత్తుని, అభివృద్ధిని ప్రశ్నార్థకంలో పడవేస్తున్నాయి. స్టేజీలమీద ప్రకటనలు చేయడం కాకుండా.. నిర్ణయాధికారం ఉన్న ముఖ్యమంత్రి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం పెడితే మేము ఎక్కడికైనా రావడానికి సిద్ధం. నా కొట్లాట రూపాయి రూపాయి కూడబెట్టి కట్టుకున్న పేదల ఇళ్ళకోసం.మీరు లక్షన్నర కోట్లు పెట్టే ఖర్చు పేదల కోసమేనా ? అంత బడ్జెట్ మతలబు ఎంటో తేలాల్సిఉంది.ఈ విషయాలపై స్పష్టత వచ్చే వరకు నా ప్రతిఘటన ఉంటుంది. పదవి ఉన్నా లేకున్నా నేను ప్రజల పక్షాన ఉండేవాన్ని అని తెలంగాణ సమాజానికి తెలుసు నని పేర్కొన్నారు.

ఆస్పత్రిలో బెదిరింపులు, వేధింపులు ర్యాగింగ్కు పాల్పడినందుకు...

-కోల్కతా ఆర్జి కర్ హాస్పిటల్లో 10 మంది డాక్టర్లపై బహిష్కరణ వేటు

కోల్కతా అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కోల్కతా ఆర్జి కర్ హాస్పిటల్లో 10 మంది డాక్టర్లపై బహిష్కరణ వేటు పడింది. ఆస్పత్రిలో బెదిరింపులు, వేధింపులు , ర్యాగింగ్ , మనీలాండరింగ్ తదితర నేరాలకు పాల్పడినట్టు వీరిపై ఆరోపణలు రావడంతో హాస్పిటల్ అంతర్గత కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకుంది. సదరు డాక్టర్లను కాలేజీ హాస్టల్ నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని , వారి ఇళ్లకు నోటీసులు పంపాలని సమష్టిగా నిర్ణయించినట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు. పది మంది వైద్యుల బహిష్కరణతోపాటు, ఇంటర్న్లు, విద్యార్థులు, హౌస్ సిబ్బందితో సహామొత్తం 59 మంది వ్యక్తులను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్టు అధికారులు తెలిపారు. బహిష్కరణ వేటు పడిన డాక్టర్లలో సౌరభ్ పాల్, ఆశిష్ పాండే (సిబిఐ అరెస్ట్ చేసింది), అభిషేక్ సేన్, ఆయుశ్రీదాపా, నిర్జస్ బార్సీ, సరీఫ్ హసన్, నీలాగ్ని దేబ్నాద్, అమరేంద్రసింగ్, సత్పాల్ సింగ్, తన్వీర్ అహ్మద్ కాజీలు ఉన్నారు.ఈ డాక్టర్లు తమ హాస్టల్ను ఖాళీ చేయడానికి అధికారులు 72 గంటల సమయం ఇచ్చారు. మరోవైపు బహిష్కరణకు గురైన డాక్టర్ల పేర్లు రాష్ట్ర వైద్య మండలికి పంపిస్తామని అధికారులు తెలిపారు. ఆ డాక్టర్ల మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లను సమీక్షించవచ్చు. లేదా రద్దు చేసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ ఆర్జీ కర్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్పై జరిగిన హత్యాచారం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని డాక్టర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు నిరసన కొనసాగిస్తున్నారు. డాక్టర్పై హత్యాచార సంఘటన తరువాత రాష్ట్రంలో అనేక ప్రభుత్వ ఆస్పత్రుల్లో బెదిరింపు సంస్కృతి కొనసాగుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి.

రైతులను కలవడం, వారికి సేవ చేయడం నాకు దేవుడిని పూజించినట్లే: కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ రైతులు మరియు రైతు సంఘాలతో తన సంభాషణలో భాగంగా ఈరోజు న్యూఢిల్లీలో రైతు సంఘాల సభ్యులతో చర్చలు జరిపారు. శ్రీ చౌహాన్ కిసాన్ మహాపంచాయత్ అధినేతకు మరియు ఆయన యూనియన్లోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పలువురు రైతు ప్రతినిధులు మరియు రైతులకు స్వాగతం పలికారు. రైతు సంఘాలు పలు కీలక అంశాలపై చర్చించి సూచనలు చేశారు.శ్రీ చౌహాన్ ఈ రోజు కిసాన్ మహాపంచాయత్ అధినేత రాంపాల్ సింగ్ మరియు ఆయన యూనియన్లోని వివిధ రాష్ట్రాలకు చెందిన అనేక మంది రైతు ప్రతినిధులతో చాలా అర్థవంతమైన చర్చలు జరపడం నా అదృష్టమని అన్నారు. చాలా విషయాలు చర్చించుకున్నాం. రైతులతో జరిగిన చర్చలో రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చినందున వాటిని చిత్తశుద్ధితో, సీరియస్గా పరిగణిస్తాం. వ్యవసాయ శాఖ మంత్రిగా రైతులు ముందుకు సాగేందుకు, వ్యవసాయ రంగం పరిస్థితి మెరుగుపడేందుకు అన్ని విధాలా కృషి చేస్తాను.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ రైతు స్నేహపూర్వకమని, రైతులతో సంభాషించడం వారి సమస్యలను అర్థం చేసుకోవడంలో ఎంతగానో దోహదపడుతుందని శ్రీ చౌహాన్ అన్నారు. శ్రీ చౌహాన్ మాట్లాడుతూ రైతుల కోసం కృషి చేయాలని కిసాన్ మహాపంచాయత్ అధినేత రాంపాల్ సింగ్ అన్నారు. రైతులు అనేక అర్థవంతమైన సమస్యలను లేవనెత్తారు. ప్రధాని నాయకత్వంలో ఎన్నో పనులు జరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో, రైతుల ప్రయోజనాల కోసం నిరంతరం అనేక నిర్ణయాలు తీసుకోవడం, కృషి వికాస్ యోజనలో వెసులుబాటు వంటి అనేక నిర్ణయాలు, పథకం అనుకూలంగా ఉన్న రాష్ట్రానికి మాత్రమే పని చేయాలని అందించబడింది. ఇలాంటి అనేక విషయాలపై పని జరిగింది మరియు ఇలాంటి అనేక విషయాలపై పని చేయాల్సి ఉంది. ఫసల్ బీమా స్కీమ్తోపాటు పలు అంశాలపై రైతులు దృష్టి సారించారు. మేము ఈ సమస్యలను పూర్తి తీవ్రతతో పరిష్కరించడానికి ప్రయత్నిస్తాము.

రైతులను కలవడం చాలా సంతోషంగా ఉందని, వారికి సేవ చేయడం నాకు దేవుడిని పూజించినట్లేనని కేంద్రమంత్రి అన్నారు. మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. పంటల బీమా క్లెయిమ్లో ఎలాంటి నిర్బంధం లేదని అన్నారు. రుణం పొందిన మరియు రుణం పొందని రైతులలో ఇది స్వచ్ఛందంగా ఉండాలి. స్వచ్ఛందంగా కాకపోతే దాన్ని కూడా ఈ పథకం కిందకు తీసుకువస్తారని చాలాసార్లు చూశారు.. ఇలా ఎన్నో విషయాలు చర్చకు వచ్చాయి.

కాకినాడ పోర్ట్లో అవినీతి తిమింగలాలు..

విశాఖపట్నం, అక్టోబర్ 7 : లంచం తీసుకుంటూ సీబీఐకి చిక్కారు కాకినాడ కస్టమ్స్ అధికారులు.. కాకినాడకి చెందిన శ్రీ చంద్ర బల్క్ కార్గో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి భరత్ నుంచి రూ.3,18,200 లంచం తీసుకుంటుండగా పోర్టు కస్టమ్స్ సూపరిడెంట్ వై శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకున్నారు సీబీఐ అధికారులు..అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా.. పోర్ట్ అసిస్టెంట్ కమిషనర్, ఇతర కస్టమ్ అధికారుల నుంచి 27.74 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.. మొత్తం పోర్ట్ అధికారుల నుంచి 31 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు సీబీఐ అధికారులు.. ఈ కేసులో మరికొందరు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నట్లు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు.. ఇక, విశాఖ సీబీఐ కోర్టులో నిందితులను హాజరుపరచగా రిమాండ్ విధించింది న్యాయస్థానం.. విలువైన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నామని.. దర్యాప్తు కొనసాగుతుందని నేడు విడుదల చేసిన ప్రకటన సిబిఐ ఎస్పీ చెప్పారు..

అంతరిక్ష కేంద్రం నుంచి వినియోగించుకోనున్న సునీత విలియమ్స్



న్యూ డిల్లీ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నాసా ఆస్ట్రోనాట్ సునీత విలియమ్స్ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. త్వరలో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె తన ఓటును అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి వినియోగించుకోనున్నారు.బోయింగ్ సంస్థ ఈ ఏడాది జూన్లో చేపట్టిన స్టార్లైనర్ స్పేస్ మిషన్ ద్వారా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఐఎస్ఎస్కు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే తిరుగు ప్రయాణంలో బోయింగ్ స్టార్లైనర్లో సాంకేతిక లోపం తలెత్తటంతో వ్యోమగాములు అంతరిక్షంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ వారిద్దరూ అంతరిక్షంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నవంబర్లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో వారు స్పేస్ నుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు.ప్రస్తుతం ఐఎస్ఎస్లో కమాండర్గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె భూ ఉపరితలానికి సుమారు 400 కిలోమీటర్ల పైనుంచి తన ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోనున్నారు. అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములు కూడా ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు 1997లో అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం ద్వారా ఇప్పటికే పలువురు ఐఎస్ఎస్ నుంచి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అంతరిక్షం నుంచి ఓటు హక్కు వినియోగించుకున్న తొలి అమెరికన్గా డేవిడ్ వోల్ఫ్ రికార్డులకెక్కారు. మిర్ స్పేస్ స్టేషన్ నుంచి ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక 2020 ఎన్నికల్లో కేట్ రూబిన్స్ కూడా ఇలానే ఓటేశారు. ఇప్పుడు సునీత విలియమ్స్ అంతరిక్షం నుంచి ఓటు వేసి వారి సరసన చేరేందుకు సిద్ధమయ్యారు. విదేశాల్లో ఉన్న అమెరికన్లు ఎలాగైతే ఓటు హక్కు వినియోగించుకుంటారో అలానే సునీత కూడా ఓటేయనున్నారు. ఇందుకోసం ఆమె తొలుత ఫెడరల్ పోస్ట్ కార్డు అప్లికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అది వచ్చాక ఐఎస్ఎస్ కంప్యూటర్ సిస్టం నుంచి ఎలక్ట్రానిక్ బ్యాలెట్ పద్ధతిలో తన ఓటు హక్కును వినియోగించుకుంటారు.నవంబర్ 5న అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ బరిలోకి దిగారు. ఇద్దరి మధ్యా తీవ్రమైన పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో గెలుపెవరిదన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. తాను క్షేమంగానే ఉన్నా... రతన్ టాటా

ముంబై అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రముఖ పారిశ్రామిక వేత్త, టాటా సన్స్ మాజీ చైర్మన్ రతన్ టాటా తీవ్ర అస్వస్థతకు గురైనట్లు వార్తలు వస్తున్నాయి. రక్తపోటు తగ్గిపోవడంతో వెంటనే ఆయనను ముంబైలోని బ్రీచ్కాండీ ఆసుపత్రికి తరలించారని, ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. దీంతో పలువురు ప్రముఖులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అస్వస్థత వార్తలపై రతన్ టాటా స్పందించారు.ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. తాను క్షేమంగానే ఉన్నానని తెలిపారు. ఐసీయూలో చేరిన వార్తలను రతన్ టాటా ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు. 'నా ఆరోగ్యంపై వచ్చిన వార్తలు నిరాధారమైనవి. నా వయసు రీత్యా వచ్చిన ఆరోగ్య పరిస్థితుల కారణంగా నేను ప్రస్తుతం వైద్య పరీక్షలు చేయించుకుంటున్నాను. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను క్షేమంగానే ఉన్నాను. నా ఆరోగ్యంపై ఆందోళన చెందిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు' అని రతన్ టాటా పేర్కొన్నారు.

మెయిల్స్ మరియు పార్శిల్ రంగంలో ఇండియా పోస్ట్

వినూత్న కార్యక్రమాలు చేపట్టింది - పోస్ట్ మాస్టర్ జనరల్ కృష్ణ కుమార్ యాదవ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : తపాలా శాఖ దేశంలోని చివరి మైలు వరకు వినూత్న సేవలు మరియు కొత్త సాంకేతికతలతో తన సేవా పరిధులను నిరంతరం విస్తరిస్తోంది. ఈ మొబైల్, ఇమెయిల్ మరియు సోషల్ మీడియా యుగంలో కూడా అక్షరాలు వాటి ప్రాముఖ్యతను నిలుపుకున్నాయి. ప్రభుత్వం మరియు కోర్టుకు సంబంధించిన లేఖలు, ఆధార్ కార్డులు, పాస్‌పోర్ట్‌లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఓటర్ ఐడి కార్డులు, పాన్ కార్డ్‌లు, బ్యాంక్ చెక్ బుక్‌లు మరియు ఎటిఎం కార్డులతో సహా ముఖ్యమైన పత్రాలు ఇప్పటికీ పోస్టాఫీసుల ద్వారా పంపబడుతున్నాయి. ఉత్తర గుజరాత్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీ కృష్ణ కుమార్ యాదవ్ అహ్మదాబాద్‌లోని షాహిబాగ్‌లోని ప్రాంతీయ ఖఓఉ కార్యాలయంలో 'మెయిల్స్ మరియు పార్శిల్ డే' సందర్భంగా జరిగిన 'కస్టమర్ మీట్'లో 'నేషనల్ పోస్టల్ వీక్'ను ప్రారంభించి, ప్రసంగిస్తూ ఈ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తపాలా సేవలపై డైరెక్టర్ పోస్టల్ సర్వీసెస్ శ్రీమతి మీటా కె.షా మాట్లాడుతూ వివిధ ఎగుమతిదారులతో విస్తృత చర్చలు జరిపారు.

పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీ కృష్ణ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తపాలా శాఖ మెయిల్స్ మరియు పార్శిల్ సేవల రంగంలో అనేక ఆవిష్కరణలను అమలు చేస్తోందన్నారు. స్పీడ్ పోస్ట్, బిజినెస్ పార్శిల్, డక్ఘర్ నిర్యాత్ కేంద్రం, బిజినెస్ పోస్ట్, మీడియా పోస్ట్, బిల్ మెయిల్ సర్వీస్, రిటైల్ పోస్ట్, లాజిస్టిక్స్ పోస్ట్, డైరెక్ట్ పోస్ట్, ఇ వంటి వివిధ వ్యాపార రంగాల నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన సేవల శ్రేణిని ఇండియా పోస్ట్ అందిస్తుంది. -పోస్ట్, ఇ-చెల్లింపు, ఆధార్ సేవలు మరియు పాస్‌పోర్ట్ సేవలు. పోస్టల్ ఛానెల్ ద్వారా వాణిజ్య ఎగుమతులను ప్రోత్సహించడానికి ఎగుమతిదారులకు ఒక-స్టాప్ పరిష్కారంగా డక్ఘర్ నిర్యాత్ కేంద్రాలు స్థాపించబడ్డాయి. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ (ఉఎ), మరియు ఓఆఇల ఉత్పత్తులు డక్ఘర్ నిర్యాత్ కేంద్రాల ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లకు చేరుతున్నాయి, "వోకల్ ఫర్ లోకల్" మరియు "ఆత్మనిర్భర్ భారత్" భావనలను బలోపేతం చేస్తున్నాయి.

పోస్ట్ మాస్టర్ జనరల్, శ్రీ కృష్ణ కుమార్ యాదవ్ స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రపంచ మార్కెట్లకు అనుసంధానించడంలో పోస్టల్ నెట్‌వర్క్ యొక్క సౌలభ్యం మరియు సమర్థతపై ఉద్ఘాటించారు. స్పీడ్ పోస్ట్, బిజినెస్ పార్శిళ్లను క్రమబద్ధీకరించి పంపిణీ చేసేందుకు ప్రత్యేక సార్టింగ్ హబ్‌లు, నోడల్ డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇ-కామర్స్ ఉత్పత్తులకు క్యాష్ ఆన్ డెలివరీ సర్వీస్ అందించబడుతోంది. పోస్ట్‌మ్యాన్ మొబైల్ అప్లికేషన్ (ఖఓం) ద్వారా పోస్టల్ వస్తువుల డెలివరీ స్థితి నిజ సమయంలో నవీకరించబడుతోంది. ఆన్‌లైన్ ట్రాక్ మరియు ట్రేస్ సౌకర్యం కూడా కల్పించబడింది. తపాలా శాఖ ద్వారా మెయిల్ మరియు పార్శిల్స్ వేగంగా ప్రసారం చేసేందుకు కొత్త రవాణా విధానాన్ని రూపొందించారు. ఇండియా పోస్ట్ మరియు ఇండియన్ రైల్వేలు సంయుక్తంగా 'రైల్ పోస్ట్ గతి శక్తి ఎక్స్‌ప్రెస్ కార్గో సర్వీస్'ను సంయుక్త పార్శిల్ ఉత్పత్తిగా ప్రారంభించాయి. క్లిక్ ఉ బుక్ సర్వీస్, పార్శిల్ ప్యాకేజింగ్ యూనిట్లు మరియు పోస్టాఫీసులో ఖఖ కోడ్‌ల ద్వారా డిజిటల్ చెల్లింపు సౌకర్యం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఖఓఉ శ్రీ ఐఐ యాదవ్ అంతర్జాతీయ మెయిల్ యొక్క శీఘ్ర ప్రసారం కోసం, షాహిబాగ్, అహ్మదాబాద్‌లో ఫారిన్ పోస్ట్ ఆఫీస్ మరియు సూరత్‌లో ఇంటర్నేషనల్ బిజినెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆన్-స్పాట్ కస్టమ్ క్లియరెన్స్ అందుబాటులో ఉంది. అంతర్జాతీయ పార్శిల్ సేవ ప్రపంచవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ గమ్యస్థాన దేశాలు మరియు ప్రాంతాలకు అందుబాటులో ఉంది.

కార్యక్రమాన్ని మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ చిరయు వ్యాస్, స్వాగత ఉపన్యాసంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎం.ఎం. షేక్, మరియు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రితుల్ గాంధీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ రవీంద్ర పర్మార్ సమన్వయం చేయగా, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ఇన్‌స్పెక్టర్ శ్రీ భవిన్ ప్రజాపతి అందించారు. ఈ సందర్భంగా పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీమతి మీటా కె. షా, అహ్మదాబాద్ సిటీ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ గోవింద్ శర్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వి.ఎం. వహోరా, డిప్యూటీ చీఫ్ పోస్ట్ మాస్టర్ ఉఖా శ్రీ అల్పేష్ షా, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఓ.ఓ. షేక్, శ్రీ రితుల్ గాంధీ, శ్రీమతి మంజుల పటేల్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ రవీంద్ర పర్మార్, శ్రీ రోనక్ షా, ఇన్స్పెక్టర్ పోస్టులు శ్రీ భవిన్ ప్రజాపతి, శ్రీ యోగేంద్ర రాథోడ్, మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ ఖేమ్‌చంద్ రాథోడ్, శ్రీ దీపల్ మెహతాతో పాటు ఉత్తర గుజరాత్ ప్రాంతానికి చెందిన అనేక మంది అధికారులు , అహ్మదాబాద్, మరియు వివిధ కార్పొరేట్ సంస్థలు మరియు విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు.

ఇప్పటి వరకు 59 అనుభవ్ అవార్డులు మరియు 19 జ్యూరీ సర్టిఫికేట్‌లను ప్రదానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, పింఛను ఉ పెన్షనర్ల సంక్షేమ శాఖ మార్చి, 2015లో 'అనుభవ' పేరుతో ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించింది, ప్రభుత్వంతో పని చేసిన వారి అనుభవాలను పంచుకోవడంలో 'అర్హత కలిగిన' పదవీ విరమణ/విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు.

ఆ తర్వాత, 2015లో ఒక వార్షిక అవార్డ్స్ స్కీమ్‌ని వ్రాత అప్‌ల ద్వారా అనుభవాలను సమర్పించడాన్ని ప్రోత్సహించడానికి మరియు ప్రోత్సహించడానికి రూపొందించబడింది. ఇప్పటి వరకు, 10,886 రైట్-అప్‌లు ప్రచురించబడ్డాయి మరియు ఏడు అనుభవ్ అవార్డుల వేడుకల్లో 59 అనుభవ్ అవార్డులు మరియు 19 జ్యూరీ సర్టిఫికేట్‌లతో 78 అత్యుత్తమ రైటప్‌లు అందించబడ్డాయి.

భారత ప్రభుత్వం నేషనల్ అనుభవ్ అవార్డ్స్ స్కీమ్, 2025ని నోటిఫై చేసింది. ఈ పథకంలో పాల్గొనడానికి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు/పెన్షనర్లు తమ అనుభవ్ రైటప్‌లను సమర్పించాలి. ఆ తర్వాత, సంబంధిత మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్లు 31.03.2025 వరకు అంచనా వేసిన తర్వాత ప్రచురించిన రైటప్‌లు ఐదు అనుభవ్ అవార్డులు మరియు 10 జ్యూరీ సర్టిఫికెట్‌ల కోసం షార్ట్‌లిస్ట్ చేయబడతాయి.

నేషనల్ అనుభవ్ అవార్డ్స్ స్కీమ్, 2025 అనుభవ పోర్టల్ చరిత్రలో మొదటి సారి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, ప్రభుత్వ రంగ బ్యాంకులతో సహా సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌ల (అఖుజలు) ఉద్యోగులు కూడా అర్హులు. వారి వ్రాతలను సమర్పించినందుకు. దీనితో, భారతదేశంలోని బలమైన మరియు శక్తివంతమైన పబ్లిక్ సెక్టార్‌లో ప్రబలంగా ఉన్న అమూల్యమైన అనుభవాలు, అంతర్దృష్టులు మరియు ఉత్తమ అభ్యాసాలు అనుభవ్ పోర్టల్ యొక్క ఎప్పటికప్పుడు పెరుగుతున్న నిధిని కూడా సుసంపన్నం చేస్తాయి. ఇంకా, పెన్షనర్లు రిటైర్‌మెంట్‌లను సమర్పించే పదవీ విరమణ యొక్క ఒక సంవత్సరం ప్రస్తుత కాల పరిమితిని ఇప్పుడు మూడు సంవత్సరాల వరకు పొడిగించారు.

నేడు దేవదేవుడి గరుడ సేవ

తిరుపతి, అక్టోబర్ 7 : సప్తగిరీధీశుడు శ్రీవేంకటేశ్వర స్వామి గరుడ సేవకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల కొండపైకి పెద్ద సంఖ్యలో వాహనాలు రావడానికి వీల్లేదని స్పష్టం చేశారు. స్వామి గరుధ సేవకు ఏపీఎస్ ఆర్టీసీ 400కి పైగా బస్సులు ఏర్పాటు చేసిందని 3 వేల ట్రిప్పులు తిరుగుతాయన్నారు.

"గరుడ సేవకు వచ్చే భక్తుల భద్రతకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. 1200 మంది తిరుమల తిరుపతి విజిలెన్స్ సిబ్బంది విధుల్లో ఉంటారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పోలీసు విభాగం నుంచి 3,800 మంది విధుల్లో ఉన్నారు. వారిలో 1,500 మంది గరుడ సేవ కోసం పని చేస్తున్నారని వివరించారు..

తిరుమలలోని ప్రధాన కూడళ్లలో డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమాడ వీధుల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా భక్తులంతా సంతృప్తిగా గరుడసేవ వీక్షించేలా ఏర్పాట్లు చేశామని, వేలా మంది దర్శించుకునేలా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు.

గురుడ సేవకు దాదాపు 3.50 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశామని, ప్రధాన కూడళ్లలో అన్నప్రసాదం అందుబాటులో ఉంటుందన్నారు. భక్తులను గందరగోళానికి గురిచేసే విధంగా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో హెచ్చరించారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్, అక్టోబర్ 7 : రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మాజీమంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన నిజామాబాద్ వ్యవ సాయ కమిటీ నూతన కార్య వర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హాందాన్, చైర్మన్ అన్వేష్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూప తిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ముప్పాగంగారెడ్డి, వైస్ చైర్మన్ గా జంగిటి రామచందర్ లు, పాలకవర్గ సభ్యులు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ? గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డబ్బులు రూ.8 కోట్ల రూపాయలు ఇతర జిల్లాలకు తీసుకెళ్లారని ఆరోపించారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి, ఆ రూ.8 కోట్లు వెనక్కి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు.

గత 10ఏళ్ల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమమన్నారు. యువతకు నిరుద్యోగ కల్పనకై సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నరసారెడ్డి, సొసైటీ చైర్మన్ తారాచార్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, నగేష్ రెడ్డి, భక్తవత్సలం (ఢిల్లీ) కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో- ఇద్దరు కార్మికులు మృతి

మేడ్చల్ , అక్టోబర్ 7 : మేడ్చల్ జిల్లా కండ్లకోయలో విషాదం నెలకొంది. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు కంపెనీ గోదాము వద్ద హైటెన్షన్ విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు మృతి చెందారు. వాహనంలో నిచ్చెనను తరలిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది.

మృతులు గుడుబైటా (26), మంగి(25)లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో నలుగురికి గాయాలవ్వగా.. వారు కండ్లకోయలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు.

పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారు

-ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు

హైదరాబాద్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదం నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ కు మధ్య సోషల్ మీడియా వేదికగా మొదలైన వార్ ఇప్పటికీ కొనసాగుతోంది. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రకాష్ రాజ్ తప్పు పడుతూ వరుస ట్వీట్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పవన్‌పై ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'పాలిటిక్స్‌లో పవన్ కల్యాణ్ ఫుట్‌బాల్ లాంటివారు. ఆయనను ఎవరైనా ఉపయోగించుకుంటారు. పవన్ చెబుతున్నట్లు సనాతన ధర్మం, హిందూ మతం ప్రమాదంలో లేవు. కేవలం బీజేపీ మాత్రమే ఇబ్బందుల్లో ఉంది' అని అన్నారు. పవన్ కల్యాణ్ నటుడిగా వివిధ చిత్రాల్లో వేర్వేరు పాత్రలు పోషిస్తారన్నారు. పాలిటిక్స్ అలా కాదని, ఓ స్థిరమైన ఆలోచన ఉంటే బాగుంటుందని హితవు పలికారు. అంతకుముందు.. ఎంజీఆర్‌పై పవన్ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. దానికి స్పందించిన ప్రకాశ్ రాజ్.. ఉన్నట్టుండి ఎంజీఆర్‌పై ఎందుకింత ప్రేమో అంటూ సెటైర్ వేశారు. 'ఉన్నట్టుండి ఎంజీఆర్‌పై ఎందికింత ప్రేమో.. పైనుంచి ఆదేశాలు అందాయా.. జస్ట్ ఆస్కింగ్' అంటూ ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే.

సెక్రటేరియట్ ఎఫ్‌టీఎల్‌లో ఉంటే లేని ఇబ్బంది.. పేదల ఇండ్లు ఉంటే ఏంటి..

-ప్రభుత్వంపై అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నల వర్షం

హైదరాబాద్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా అన్నారు. జీహెచ్ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్‌లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్‌లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ హామీల్లో పేదల సంక్షేమం ఉందని మర్చిపోవద్దని చెప్పారు. సెక్రటేరియట్‌తో పాటు బాపు ఘాట్ ఇలా మరెన్నో ప్రముఖ కట్టడాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర పరిపాలన విభాగం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పుడు లేని ఇబ్బంది పేదల ఇండ్లు ఉంటే ఇబ్బంది ఏమిటని అని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము మద్దతు ఇస్తామని, కానీ పేదలు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. ప్రధాని మోడీ పాలనలో ముస్లిం మైనార్టీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఆయన ప్రసంగాలు వినే ఉద్దేశం లేకనే తాను పార్లమెంటుకు వెళ్లలేదని చెప్పారు. గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక్క ముస్లిం ఎంపీ లేరని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కనుసన్నల్లో నడుస్తుందన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా ట్రిబుల్ తలాక్, సీఏఏ లాంటి చట్టాలు తెచ్చారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు విషయంలో బీజేపీ అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. మహారాష్ట్ర, కశ్మీర్, హర్యానాలో ఆ పార్టీ ఓటమి ఖాయమన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు...

సంగారెడ్డి, అక్టోబర్ 7 : (నేటినిజం ప్రతినిధి): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 55 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. జిల్లాకలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల సమస్యల పరిష్కారంలో మరింత పటిష్టంగా వ్యవహరించాల్సిన అవసరాన్నిస్పష్టంగా తెలియజేసారు.

ఈ దరఖాస్తులను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి, సమయానికి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి దరఖాస్తులను సమయానుకూలంగా పరిశీలించడంతో పాటు, సంబంధిత శాఖలకు తరలించి తక్షణమే పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టంచేశారు. ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని ఆమె పేర్కొన్నారు. శాఖలవారీగా పెండింగ్ లో వున్నవాటిని వెంటనే పరిష్కరించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్న ఆదేశించారు. ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించబడాలని, ఇంకా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో సజావుగా క్లియర్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 55 దరఖాస్తులు రాగా రెవిన్యూ శాఖా 35 , మార్కు ఫెడ్ 2, సేర్వే ల్యాండ్ రికార్డు 2,పంచాయతీ ఉ పి టి విభాగం 2, పంచాయతీరాజ్ 1, డి ఆర్ డి ఓ 3, పురపాలక సంఘం 6, విద్యాశాఖ 1 ,ఎక్సైజ్ శాఖ 2, రవాణా శాఖ 1, అందాయని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు ప్రజా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఫ్రైడే డ్రైడే నిర్వహణ పాఠశాలలు ,వసతుగృహాలు క్రమంతప్పకుండా తనికీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు . ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరగా స్పందించి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై దృష్టి సారించడానికి ప్రత్యేక ప్రచారం 4.0

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పబ్లిక్ గ్రీవెన్స్ మార్గదర్శకత్వంలో, న్యాయ శాఖ పెండింగ్‌ను క్లియర్ చేయడానికి మరియు కార్యాలయ ప్రాంగణంలోని స్వచ్ఛతపై దృష్టి సారించడానికి ప్రత్యేక ప్రచారం 4.0 ప్రచారాన్ని అమలు చేస్తోంది. న్యూఢిల్లీలోని జైసల్మేర్ హౌస్‌లో ఉన్న తన కార్యాలయ సముదాయంతో పాటు, స్వచ్ఛతా భాగంలో చురుకుగా పాల్గొనేందుకు నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ భోపాల్ మరియు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఔంబాం)తో కూడా డిపార్ట్‌మెంట్ నిమగ్నమై ఉంది. ప్రచారం యొక్క. గత సంవత్సరాల్లో మాదిరిగానే, ఈ సంవత్సరం కూడా, ఈ ప్రచారం రెండు దశల్లో విస్తరించింది, ఫేజ్-ఎ (16/9/2024-30/9/2024 నుండి) గుర్తింపు దశ, ఇందులో పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలు (ఎంపీల నుండి సూచనలు వంటివి , పార్లమెంటరీ హామీలు, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు, అంతర్ మంత్రిత్వ శాఖల సూచనలు, ప్రజా ఫిర్యాదులు మొదలైనవి) ఇంకా, స్ర్కాపింగ్, క్లీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ అవసరమయ్యే స్థలాలను గుర్తించాలి. ఫేజ్-ఎఎ 2/10/2024 నుండి 31/10/2024 వరకు గుర్తించబడిన పెండెన్సీ యొక్క క్లియరెన్స్ మరియు గుర్తించబడిన సైట్‌లు/ప్రాంతాలను శుభ్రపరచడం/అభివృద్ధి చేయడం మరియు సుందరీకరించడం కోసం కేటాయించబడుతుంది. ఈ ప్రచారంలో ఇప్పుడే ముగిసిన ఫేజ్ 1లో, ఎంపీల నుండి 03 రిఫరెన్స్‌లు మరియు 281 పబ్లిక్ గ్రీవెన్స్‌లు పారవేయడం కోసం గుర్తించబడ్డాయి, 272 ఫిజికల్ ఫైల్‌లు కలుపు తీయడానికి కేటాయించబడ్డాయి మరియు 138 ఈ-ఫైళ్లు మూసివేత కోసం ఎంపిక చేయబడ్డాయి. అంతేకాకుండా, 06 పార్లమెంటరీ హామీలు, 01 రాష్ట్ర ప్రభుత్వాల సూచన, 01 అంతర్ మంత్రిత్వ సూచనలను కూడా పారవేయడానికి గుర్తించడం జరిగింది. ఇది కాకుండా, డిపార్ట్‌మెంట్ కార్యాలయ ఆవరణలో స్ర్కాపింగ్, క్లీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ అవసరమయ్యే 4 సైట్‌లను కూడా గుర్తించారు. పైన పేర్కొన్న వాటితో పాటు, డిపార్ట్‌మెంట్ కార్యాలయ ప్రాంగణంలోని విస్తీర్ణంలో పనికిరాని వస్తువులను గుర్తించి పారవేసేందుకు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఇలాంటి 71 అంశాలను కమిటీ గుర్తించింది. రెండో దశ ప్రచారంలో ఈ అంశాలను ఖండించే పనిలో కమిటీ ఉంది. ఈ వస్తువులను పారవేయడం ద్వారా ఉత్పత్తి చేయబడిన మొత్తం ప్రభుత్వ ఖజానాలో జమ చేయబడుతుంది ప్రత్యేక ప్రచారం 4.0 యొక్క రెండవ దశలో మొదటి దశలో గుర్తించినట్లుగా, శుభ్రపరచడం మరియు సుందరీకరణ కోసం ఎంపిక చేసిన సైట్‌ల నిర్వహణ మరియు మెరుగుదల కోసం ఎంపిక చేసిన పెండింగ్‌లో ఉన్న విషయాలను/ వస్తువులను పారవేసేందుకు పండిన అంశాలను పారవేసేందుకు డిపార్ట్‌మెంట్ కట్టుబడి ఉంది.

అర్చకుడిపై దాడిని ఖండించిన ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక

వరంగల్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వరంగల్ నగరంలోని గిర్మాజీపేట గోవిందరాజస్వామి అర్చకుడు వరయోగుల మురళీకృష్ణ స్వామిపై జరిగిన దాడిని ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక తీవ్రంగా ఖండించింది. కొందరు రాజకీయనాయకులు కొంతకాలంగా ఆలయభూములను అన్యాక్రాంతం చేసేందుకు అర్చకులపై దాడులకు తెగబడుతున్నారని సమైఖ్యవేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది. అనువంశికంగా వస్తున్న ఆలయాల్లో అర్చకులుగా వారే కొనసాగాలని పేర్కొంది. అర్చకుడిపై దాడిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చింతాకుల అనిల్ కుమార్, సునీల్ ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సమైఖ్యవేదిక డిమాండ్ చేసింది. దాడి జరిగిన ఘటనపై ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తోమాల కొండస్వామి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుసగరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు తిరుకోవెల కేశవ్ కుమార్, కోశాధికారి తోమాల వేణు తదితరులు పాల్గొని అర్చకుడు వరయోగుల మురళీకృష్ణస్వామిపై దాడిని ఖండించారు. ఆలయంలో అనాదిగా కొనసాగుతున్న సాంప్రదాయాన్ని మాత్రమే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. నూతనంగా కొంతమంది అర్చకులను నియమించి వారితోనే చేయించాలని చేస్తున్న కుట్రలను నిలిపివేయాలన్నారు. అనాదిగా దేవుడిని నమ్ముకుని నిత్యదీపారాధన చేస్తున్న అర్చకుల పొట్ట కొట్టొద్దన్నారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖగారి ఆదేశాలను సైతం బేఖాతరు చేయడం పట్ల సమైఖ్యవేదిక సభ్యులు మండిపడ్డారు. అర్చకుడిపై దాడి చేయడమంటే భగవంతునిపై దాడిచేయడమేనన్నారు. స్థానిక ఇంతేజార్ గంజ్ పోలీసులు సైతం అర్చకులు అందజేసిన ఫిర్యాదుపై స్పందించి సదరు నాయకుడిపై చర్యలు తీసుకోవాలన్నారు. కొంతకాలంగా తెలంగాణలోని అనువంశిక ఆలయాల్లో భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఇందుకోసం ఆక్రమణదారులు ఎంతటికైనా తెగిడిస్తున్నారన్నారు. ఇటువంటి వారిపై కఠినంగా చర్యలుతీసుకుంటేనే మరో చోట ఇలాంటి ఘటనలు జరగవని తెలిపారు. గోవిందరాజస్వామి ఆలయభూములను కూడా కాపాడాలని కోరారు.

ఈ ఘటనపై ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక రాష్ట్ర మంత్రి కొండా సురేఖగారిని కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు. అదే విధంగా తెలంగాణలోని అన్ని దేవాలయాల్లో అర్చకులకు భద్రత కల్పించాలని కోరుతామని చెప్పారు. అనువంశికంగా వచ్చే ఆలయాలభూముల జోలికి వచ్చినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖగారి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక వెల్లడించింది.

భక్తి శ్రద్ధలతో ఘనంగా చండీయాగం

హైదరాబాద్, అక్టోబర్ 7 : మణికొండ లో ని పంచవటి కాలనీ శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో కొలువైన శ్రీశ్రీశ్రీ లలితాదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఐదవరోజైన నేడు మహాచండి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు,

ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహాచండి యాగం నిర్వహించారు .వేదపండితులతో నిర్వహించిన యాగం లో పెద్ద సంఖ్యంలో భక్తులు తమ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకుంటున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేసారు..

రైళ్లను పట్టాలు తప్పించేందుకు దుశ్చర్యలకు పాల్పడుతున్నదుండగులు

-ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ జిల్లాలో రైలు పట్టాలపై ఇసుక

లక్నో అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రైళ్లను పట్టాలు తప్పించేందుకు దుండగులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ట్రాక్‌లపై గ్యాస్ సిలిండర్లు, ఇనుప పట్టీలు ఉంచుతూ రైళ్లను పట్టాలు తప్పించేందుకు కుట్రలు పన్నుతున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ జిల్లాలో మరో ఘటన చోటుచేసుకున్నది. ఖీరూన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రఘురాజ్ సింగ్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై ఇసుకను పోశారు. అయితే ఇసుక కుప్పను చూసిన లోకో పైలట్.. రైలును ఆపేయడంతో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై నుంచి దానిని తొలగించిన తర్వాత రైలు అక్కడి నుంచి వెళ్లిపోయింది. డంపర్ నుంచి రైల్వే ట్రాక్‌పై ఇసుక పోశారని ఖీరోన్ ఎస్‌హెచ్‌వో దేవేంద్ర భడోరియా చెప్పారు. దానిని తొలగించిన తరువాత రైలు ముందుకు సాగిందన్నారు. స్థానికంగా రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా మట్టిని రవాణా చేసే పని రాత్రిపూట జరుగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఓ డ్రైవర్ డంపర్ నుంచి ఇసును రైల్వే ట్రాక్‌పై పోసి అక్కడి నుంచి పరారయ్యాడని చెప్పారు. అది జరిగిన కొద్దిసేపటి తర్వాత రాయ్‌బరేలీ-రఘురాజ్‌సింగ్ స్టేషన్ మధ్య నడుస్తున్న షటిల్ రైలు అటుగా వచ్చిందని వెల్లడించారు. అయితే లోకోపైలట్ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పిందని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేశామని, దర్యాప్తు చేస్తున్నామన్నారు. గత నెల 22న ఇలాంటి ఘటనే ఉత్తరప్రదేశ్‌లోని ప్రేమ్‌పూర్ వద్ద జరిగింది. ప్రేమ్‌పూర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్‌పై గ్యాస్ సిలిండర్ కనిపించింది. ఆ మార్గంలో వెళుతున్న గూడ్స్ రైలు లోకో పైలట్ దీనిని గుర్తించి వెంటనే ఎమర్జెన్సీ బ్రేక్‌లు వేయడంతో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై గుర్తించిన అయిదు కిలోల సామర్థ్యం గల ఖాళీ సిలిండర్‌ను తొలగించామని స్థానిక పోలీసులు వెల్లడించారు. అలాగే గుజరాత్‌లోని కిమ్-కోసాంబ మధ్య కిమ్ వంతెన సమీపంలో సెప్టెంబర్ 21న పెను ప్రమాదం తప్పింది. రైల్వే ట్రాక్‌పై సేఫ్టీ పిన్ ఇలాస్టిక్ రైల్ క్లిప్‌ను తొలగించి, గరీబ్ రథ్ రైలును ప్రమాదానికి గురయ్యేలా చేయాలని చేసిన కుట్ర విఫలమైంది.

ప్రపంచంలోనే అతిపెద్ద అపార్ట్‌మెంట్.. 20 వేల మంది నివాసం..

న్యూ డిల్లీ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రపంచంలోనే అతిపెద్ద అపార్ట్‌మెంట్ ను ఎప్పుడైనా చూశారా.. పోనీ ఎక్కడ ఉందో తెలుసా.. రీజెంట్ ఇంటర్నేషనల్' ప్రపంచంలోనే అతిపెద్ద అపార్ట్‌మెంట్. ఇది చైనాలోని కియాన్‌జియాంగ్ సెంచరీ నగరంలో ఉంది. ఈ అపార్ట్‌మెంట్‌లో ఏకంగా 20 వేల మందికి పైగా నివాసితులు ఉన్నారు. 675 అడుగుల ఎత్తైన ఈ బహుళ అంతస్తుల భవనం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనదిగా నిలుస్తోంది. మొత్తం 39 అంతస్తుల్లో ఈ భవంతిని ఎంతో అద్భుతంగా నిర్మించారు. 14 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 'ఎస్' ఆకారంలో నిర్మించారు. ఇందులో గరిష్ఠంగా 30 వేల మంది నివసించొచ్చు. ఇక ఈ భారీ నిర్మాణం అనేక సౌకర్యాలు, వసతులను కలిగి ఉండడం మరో విశేషం. ఇందులో షాపింగ్ మాల్స్, రెస్టారెంట్లు, స్కూళ్లు, హాస్పిటల్స్, స్విమ్మింగ్ పూల్స్, నిత్యవసర దుకాణాలు, సెలూన్లు, పార్కులు.. ఇలా సకల సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. నివాసితులు బిల్డింగ్ కాంపౌండ్ కూడా దాటి బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్నీ అందులోనే లభిస్తాయట. ప్రస్తుతం ఈ భవంతిలో 20 వేల మంది నివాసం ఉంటున్నారు. మరో 10 వేల మందికి సరిపడా ఏర్పాట్లు కూడా ఉన్నాయి. ఇక ఇందులో విస్తీర్ణాన్ని బట్టి రూ. 18 వేల నుంచి రూ. 50 వేల వరకూ రెంట్ ఉంటుందట. ఈ ఆకాశహర్మ్యం 2013లో ప్రారంభమైనప్పటికీ.. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నేతల నిరసన

-కేసిఆర్ కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయాలి
-కేసిఆర్ చిత్రపటానికి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు

మెదక్, అక్టోబర్ 7 :మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ లో సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లు కాంగ్రెస్ నేతలతో కలిసి వినూత్నంగా నిరసన చేపట్టారు. వారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకొని క్యాంపు కార్యాలయం గోడకు వినతి పత్రాన్ని అతికించి, లోపల కేసీఆర్ చిత్రపటానికి వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. గత పది నెలలుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నిలిచిపోయిందన్నారు. అలాగే నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పేద ప్రజలకు అందాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మీరు సమయం కేటాయించని కారణంగా పంపిణీ ప్రక్రియ నిలిచిపోయిందని, దీంతో పేద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు సైతం మీ అనుమతి లేనిదే పంపిణీ కార్యక్రమం కుదరదని పేర్కొంటున్నారన్నారు. స్థానిక ప్రజలు మీపై నమ్మకంతో గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు.

గజ్వేల్ ప్రజలు తమ సమస్యలు, కష్టాలను పరిష్కరిస్తారనే భావంతో ఉండగా, మీరు గెలిచినప్పటి నుండి అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. అలాగే మీ క్యాంపు ఆఫీసు కూడా మీకోసం ఎదురు చూస్తోందన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి ఈ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు అసంపూర్తి దశలో ఉన్న బస్టాండ్ నిర్మాణం, రింగ్ రోడ్డు తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని కోరారు. అలాగే పేద ప్రజలకు లక్కీ డ్రా ద్వారా డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించినా ఇప్పటి వరకు వారికి అందించలేదన్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని మీరు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీతో పాటు పెండింగ్ పనులు పూర్తి చేయించాలని మనవి చేశారు.

పంటరుణాల మాఫీపై ప్రధానికి లేఖ

-మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసుకు మేలు చేసేందుకు ప్రధానికి అబద్దాలతో లేఖ
-రాసిన లేఖపై మీతో బహిరంగ చర్చకు నేను సిద్ధం ...
-మీరు సిద్దమైతే తేదీ, వేదిక ఖరారు చేయాలి
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి సవాల్

హైదరాబాద్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రైతులకు పంట రుణాల మాఫీ అంశంపై ఆదివారం (2024 అక్టోబరు 06) నాడు తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారికి రాసిన లేఖ కొన్ని వాస్తవాలను కప్పిపుచ్చేలా ఉంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పిసిసి చీఫ్ గా మీరు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2023 డిసెంబర్ 09న రైతులందరికీ రూ. 2 లక్షల వరకున్న పంట రుణాలను మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చింది వాస్తవం కాదా? కానీ, ఆరు నెలలైనా రుణమాఫీ హామీ అమలు అడుగు ముందుకు పడకపోవడంతో, రైతుల్లో కాంగ్రెసు పట్ల నెలకొన్నఆగ్రహాన్ని గ్రహించిన మీరు ... 2024 మే నెలలో జరిగిన లోకసభ ఎన్నికల సందర్భంగా, కాంగ్రెస్ ఎలక్షన్ క్యాంపేనులో భాగంగా 2024 ఆగస్టు 15 కల్లా రైతులందరికీ రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తామంటూ కనిపించిన దేవుళ్లందరిపైనా ఒట్టుపెట్టి మరీ హామీ ఇచ్చిన మాట వాస్తవం కాదా? తీరా ఆగస్టు 15 కల్లా మీరు పంట రుణాలను సగం మంది రైతులకు మాత్రమే మాఫీ చేసి, మిగిలిన సగం మందికి మాఫీ చేయని మాట వాస్తవం కాదా.. ఇదే విషయాన్ని గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు శనివారం (2024 అక్టోబరు 05) నాడు మహారాష్ట్రలో జరిగిన ఓ బహిరంగ సభలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని, రుణమాఫీ కోసం రైతులింకా ఎదురు చూస్తున్నారంటూ గౌరవ ప్రధాని మోదీజీ వాస్తవాలను వివరించారు. గౌరవ ప్రధాని మోదీజీ వ్యాఖ్యలు మహారాష్ట్ర రైతులను ప్రభావితం చేస్తాయని, ఆ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు విజయావకాశాలను దెబ్బతీస్తాయని మీ పార్టీ అధిష్టానం గ్రహించి మిమ్మల్ని ఆదేశిస్తే, మీరు గౌరవ ప్రధాని మోదీజీకి లేఖ పేరుతో కొన్ని వాస్తవాలను విస్మరిస్తూ, కొన్ని అబద్దాలను రంగరిస్తూ తెలంగాణ సర్కారు రైతులకు రుణమాఫీ చేసినట్టుగా చెప్పడం దేశ ప్రజలందరినీ తప్పుదోవపట్టించడం, మోసం చేయడం కాదా.. సిఎంగా మీరు గౌరవ ప్రధానికి రాసిన లేఖలో రెండు వాస్తవాలను (1. రాష్ట్ర బడ్జెటులో రుణ మాఫీ కోసం కేటాయించిన రూ. 26 వేల కోట్లు 2. రుణమాఫీ కోసం క్యాబినెటు నిర్ధారించిన రూ. 31 వేల కోట్లు) మాత్రమే వెల్లడించారు. కానీ, వీటితో ముడిపడి మీరు రైతులను మభ్యపెట్టి, మోసం చేసిన అంశాలను, మిగిలిన వాస్తవాలను విస్మరించి గౌరవ ప్రధానికి లేఖ రాయడం ద్వారా దేశ ప్రజలందరినీ తప్పుద్రోవ పట్టించడం, ముమ్మాటికీ మోసపూరితమే. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ అంశంలో రైతులను మభ్యపెట్టి మోసం చేసిన తీరును ప్రశ్నిస్తూ మీకు రాసిన ఈ లేఖ కాపీని కూడా గౌరవ ప్రధాని మోదీ జికి పంపుతున్నాను. ముఖ్య మంత్రి గారూ ... రైతులకు పంట రుణాల మాఫీ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమేనారైతులకు పంటరుణా ల మాఫీ అంశంపై టిపిసిసి చీఫ్ గా, ముఖ్యమంత్రిగా మీరు వివిధ సందర్భాల్లో మాట్లాడిన మాటలకు, ఇచ్చిన హామీలకు, తీరా రుణమాఫీ జరుగుతున్న విధానానికి ఏమైనా పొంతన ఉందా.. రుణమాఫీ అంశంలో మీరు రైతులను మభ్యపెడుతూ మోసం చేస్తున్న తీరుకు సంబంధించి నేను సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలరా ...

-కాంగ్రెసు అధికారంలోకి వస్తే రైతులకు రూ. రెండులక్షల్లోపున్న పంటరుణాలను ఒకే దఫాలో అమలు చేస్తామని టిపిసిసి చీఫ్ గా మీరు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హామీ ఇవ్వలేదా.... మరి, సగం మంది రైతులకు రుణాలు మాఫీకాని మాట వాస్తవం కాదా..

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2023 డిసెంబరు 09వ తేదీన అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరు హామీ ఇచ్చారు కదా ... మరి, పది నెలలైనా ఆ హామీ పూర్తిగా అమలు కాలేదు కదా..

-రూ. రెండు లక్షల్లోపున్న పంటరుణాల మాఫీకి అవసరమయ్యే నిధుల మొత్తం రూ. 49,500 కోట్లు ... అని స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) మొదట్లోనే చెప్పింది వాస్తవం కాదా..

-ఆ తర్వాత పంట రుణ మాఫీకి రూ. 40 వేల కోట్లు ఖర్చవుతాయని 2024 మే నెల ఒకటో తేదీన గాంధీభవనులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రిగా మీరు మాట్లాడింది వాస్తవం కాదా..

-లోకసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా మీరు దేవుళ్లపై ప్రమాణం చేస్తూ 2024 ఆగస్టు 15 కల్లా రైతులందరికీ రుణ మాఫీ చేస్తామన్నది వాస్తవం కాదా..

-దాని తర్వాత జరిగిన కేబినెట్ భేటీలో రుణమాఫీ కోసం రూ. 31 వేల కోట్లు అవసరమని నిర్ణయించింది వాస్తవం కాదా..

-కానీ, తీరా రాష్ట్ర బడ్జెట్లో రుణమాఫీ పథకానికి కేటాయించింది రూ. 26 వేల కోట్లు మాత్రమే అన్నది వాస్తవం కాదా..

-తీరా 2024 జూలై 18 నుంచి ఆగస్టు 15 వరకు కేవలం 22 లక్షల 22 వేల మంది రైతులకు రూ. 17 వేల 869 కోట్లు మాత్రమే మాఫీ చేసింది వాస్తవం కాదా.. ఇది మొత్తం రుణ మాఫీ కావాల్సిన రైతుల సంఖ్యలో, అవసరమయ్యే నిధుల్లో సగం కంటే తక్కువ కాదా..

-బీఆర్ఎస్ సర్కారు 2014లోనే లక్షలోపు రుణాలున్న 35లక్షల మందికి రుణ మాఫీ కోసం రూ. 16,144 కోట్లు ఇచ్చింది. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ. 19,198 కోట్లు అవసరమని తేల్చింది. ఈ లెక్కన రెండు లక్షల్లోపున్న పంటరుణాలను మాఫీ చేసేందుకు ఇపుడు 2024లో రూ. 49,500 కోట్లు అవసరమన్న బ్యాంకర్స్ కమిటీ నివేదికను రాష్ట్ర సర్కారు ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు పక్కన పెట్టింది వాస్తవం కాదా..

-అధికారులతో సిఎంగా మారు జరిపిన రుణమాఫీ రివ్యూ మీటింగులో రుణఖాతాలున్న రైతులు తెలంగాణలో సుమారు 70 లక్షల వరకు ఉండొచ్చని తేలని విషయం వాస్తవం కదా.. ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు, కుటుంబ నిర్ధారణ చేసే రేషను కార్డు లేదనో, ఆధార్ కార్డులో తప్పు ఉందనో, ఇంకా ఏవేవో సాంకేతిక కారణాలతో లక్షలా ది రైతులకు రాష్ట్ర సర్కారు రుణమాఫీ ఎగ్గొట్టింది వాస్తవం కాదా..

-సగం మందికిపైగా రైతులకు రుణమాఫీ జరగలేదని, ఇంకా రుణ మాఫీ జరగాల్సిన రైతులు లక్షల సంఖ్యలో ఉన్నారని, వారంతా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆగ్రహంగా ఉన్నారని ఇంటలిజెన్సు రిపోర్టు ఇవ్వడం వల్లే, రుణమాఫీపై వరంగల్ లో కాంగ్రెస్ నిర్వహించతలపెట్టిన కృతజ్ఞతా సభ పూర్తిగా రద్దయింది వాస్తవం కాదా..

-ఇంకా రుణాలు మాఫీ కావాల్సిన వారి వివరాలు సేకరించేందుకు ఆగస్టు 16 నుంచి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ ... రూపొందించిన యాపులు ... రైతు కుటుంబ సర్వేలు ఏమయ్యాయి. 50 రోజులైనా ఇంకా రుణ మాఫీ కావాల్సిన వారి వివరాలను అధికారులు సేకరించలేకపోవడం సర్కారు వైఫల్యం కాదా..

-రుణమాఫీ అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి గత 50 రోజులుగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ... దీనిపై బిజెపి ప్రజాప్రతినిధులమంతా సెప్టెంబరు 31 నుంచి అక్టోబరు 01 వ తేదీ వరకు 24 గంటలపాటు నిరాహార దీక్ష చేసినా రాష్ట్ర సర్కారు స్పందించి శ్వేత పత్రం విడుదల చేయకపోవడం బాధ్యతా రాహిత్యం కాదా..

- రుణమాఫీ అంశంపై కాంగ్రెస్ చెప్పిందేంటి, చేసిందేంటి అనే వాస్తవాలపై మీరు బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ చేస్తున్నాను. నాతో బహిరంగ చర్చకు మీరు సిద్ధమైతే, అందుకు తగిన తేదీని, వేదికను మీరే సిద్ధం చేయండి. బహిరంగ చర్చ వద్దనుకుంటే, రుణమాఫీతో పాటు కాంగ్రెస్ రైతులకిచ్చిన ఇతర హామీలపై చర్చించేందుకు తక్షణమే అసెంబ్లీని సమావేశపరచాలని డిమాండ్ చేస్తున్నాను.

విజయవంతంగా ముగిసిన 18వ హైదరాబాద్ ఓపెన్ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్

హైదరాబాద్ అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);18వ హైదరాబాద్ ఓపెన్ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ హైదరాబాద్, వశిష్ట టెన్నిస్ అకాడమీలో విజయవంతంగా ముగిసింది.. 30,40,50,50,60,70 ప్లస్ ఏజ్ కేటగిరీలలో భారతదేశం నలుమూలల నుండి దాదాపు 240 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.. ఈ మహత్తర కార్యక్రమంలో హైదరాబాద్ ఓపెన్ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ (ఉూం) ప్రెసిడెంట్ డాక్టర్ నంద్యాల నర్సింహారెడ్డి - ఆఆఆ ఆఅఖ విజేతలు ఉ రన్నర్లందరికీ అభినందనలు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో హోటా అధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి, పోషకుడు చంద్రశేఖర్‌రెడ్డి ఐపీఎస్.. ఉపాధ్యక్షుడు లగ్గాని శ్రీనివాస్, కోశాధికారి సదాశివరెడ్డి, టోర్నమెంట్ చీఫ్ రెఫరర్ శివకుమార్‌రెడ్డితో పాటు డీసీపీ-మలకాజిగిరి ఎన్ఓటీ రమణారెడ్డి చాంపియన్‌లకు ట్రోఫీలు అందజేశారు. ఎఉ - చంద్ర శేఖర్ రెడ్డి 50 ప్లస్ విభాగంలో ముంబైకి చెందిన నీలకంఠ దామ్రేను ఓడించి తన మొదటి ఉూం సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.

తుది ఫలితాలు

30+ సింగిల్స్ -రన్నర్- మధు రావు,విజేత- సూర్య పవన్-9-7

30+ డబుల్స్- రన్నర్- సతీష్ / రామ రాయలు,విజేత- విజయ్ / శ్రీ రామ్ -9-4

40+ సింగిల్స్ -రన్నర్- డా. అశ్విన్,విజేత- రాజా -9-2

40+ డబుల్స్- రన్నర్- డాక్టర్ అశ్విన్/ రంజాన్,విజేత- లగ్గాని / రాజా

50+ సింగిల్స్-రన్నర్- నీలకంఠ దామ్రే,విజేత - చంద్ర శేఖర్ రెడ్డి -9-5

50+ డబుల్స్ -రన్నర్- నర్సింహారెడ్డి/ నీలకంఠం ,విజేత- వహీద్/ మనీష్ 9-1

60+ సింగిల్స్- ఉమ్మడి విజేతలు- మెహర్ ప్రకాష్, రమేష్ ఖీఔ

60+ డబుల్స్-ఉమ్మడి విజేతలు: రమేష్ ఖీఔ / పాల్ మనోహర్,మెహర్ / రామ్ రెడ్డి

70+ సింగిల్స్ -రన్నర్- అంకైహ్,,విజేత -వి గజపతి

70+ డబుల్స్ -రన్నర్- సాయిరామ్ బాబు / డా. చంద్ర శేఖర్,విజేత- గజపతి / అంకైహ్

ఈ నెల 10 నుంచి ఏపీలో మోస్తరు నుంచి భారీ వర్షాలు

అమరావతి అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీలో మళ్లీ వర్షాలు కురవనున్నాయి. ఈ నెల 10 నుంచి మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇదే నెలలో అరేబియా సముద్రంలో ఒకటి, బంగాళాఖాతంలో మరో తుఫాను ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ప్రకటించారు. తుఫాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. ఆదివారం ఏలూరు, తూర్పుగోదావరి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, ఎన్టీఆర్, అనకాపల్లి, కర్నూలు నంద్యాల, తదితర జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా రాజమహేంద్రవరంలో 53 మి.మీ. వర్షం కురిసింది. కొన్ని జిల్లాల్లో వేడి వాతావరణం కొనసాగుతోంది. కావలిలో ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 37.6 డిగ్రీలుగా నమోదైంది. కావలి, విశాఖపట్నం, తుని, కాకినాడ, నెల్లూరు, కడప, అనంతపురం, నందిగామ, నరసాపురం, తిరుపతి, మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు పెరిగాయి.

విప్లవ ఐక్య ఉద్యమల్ని నిర్మిద్దాం

-అమరుల స్థూప ఆవిష్కరణ సభలో సిపిఐ(యం ఎల్) చంద్రు పుల్లా రెడ్డి పార్టీ ఎన్. చిట్టిబాబు, బొమ్మకాంటి సిద్దిరాజు ల పిలుపు

యదాద్రి భువనగిరి అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్) ఆలేరు మండలం,జలవర్ పూర్ గ్రామంలో సిపిఐ(యం ఎల్) పార్టీ సీనియర్ నాయకుడు తటికాయల మల్లయ్య, అతని కొడుకు మదు పి వై ఎల్,చిన్న కొడుకు సూర్యం పిడిఎస్యు, తటికాయల మల్లయ్య గత 30 సం:రాలుగా విప్లవ రాజకీయాల తో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే తన చివరి స్వ షా వరకు పోరాడి మరణించడం జరిగిందితండ్రి నడిచిన దారిలోనే ఇద్దరు కుమారులు కూడా విప్లవ సంఘంలో పనిచేస్తూ మరణించడం జరిగింది కామ్రేడ్ తాటి కాయాల మల్లయ్య కుటుంబం మొత్తం విప్లవ రాజకీయాలతో సంబంధం ఉంది వారి అడుగు జాడల్లో నడిచి పీడిత ప్రజల సమస్యల కొరకు పోరాడాలనిసిపిఐ(యం ఎల్) చంద్రు పుల్లారెడ్డి పార్టీ నేతలు బొమ్మకంటి సిద్దిరాజు ,రైతు కూలీ సంఘం నాయకులు నాకిరేకంటి చిట్టిబాబు అమరుల స్థూప ఆవిష్కరణ , ర్యాలి,బహిరంగ సభలో పిలుపు నిచ్చారు అనంతరం తటికాయల మల్లయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

ఖమ్మం, అక్టోబర్ 7 :మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి సాధిస్తే భవిష్యత్ తరాలు బాగుపడతాయని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. చింతకానిలోని ఐకేపీ కార్యాలయంలో విజయభారతి మహిళా మండలి, ఎస్బీఐ -గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యాన మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ ఇస్తున్నారు.

ఈ శిబిరాన్ని శనివారం పరిశీలించిన చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎస్బీఐ, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యాన శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కోర్సు కోఆర్డినేటర్ మగ్గం వర్క్ శిక్షణను డైరెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ వహీద్, విజయభారతి మహిళా మండలి అధ్యక్షురాలు ధర్మపురి విజయలక్ష్మితో పాటు నరేశ్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మొదటి స్టాండింగ్ కమిటీ సమావేశానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ మరియు హైదరాబాదులోని ట్రాఫిక్ సమస్య తో పాటు వరంగల్, కరీంనగర్ నగరాల సమస్యలపై చర్చించారు...

న్యూ ఢిల్లీ అక్టోబర్ 7 (ఎక్స్ప్రెస్ న్యూస్); ఢిల్లీలో పార్లమెంట్ హాల్ లో జరిగిన మొదటి స్టాండింగ్ కమిటీ సమావేశానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.. హాజరైనారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ మరియు హైదరాబాదులోని ట్రాఫిక్ సమస్య తో పాటు వరంగల్, కరీంనగర్ నగరాల సమస్యలపై చర్చించారు. హైదరాబాదు చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామపంచాయతీలు ఈరోజు మున్సిపాలిటీలు కార్పొరేషన్లు గా మారాయి లేఔట్లు రెగ్యులరైజ్ కాకపోవడం వల్ల మౌలిక సదుపాయాల లోపం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల అన్ని నియోజకవర్గాలకు సంబంధించి కూడా ఇదే పరిస్థితి ఉందన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 1) ఖఓంజ (ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన) గత 10 సంవత్సరాలలో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మంజూరు చేయాల్సిన 118.64 లక్షల ఇండ్లలో , కేవలం 1.58 లక్షల ఇళ్లను మాత్రమే మంజూరు చేసింది, ఆంధ్రప్రదేశ్ 21.37 లక్షలు, ఉత్తరప్రదేశ్ 17.76 లక్షలు,మహారాష్ట్ర 13.64 లక్షలు మరియు గుజరాత్ 13.64 లక్షల ఇండ్లు మంజూరు చేశారు. గత 10 సంవత్సరాలుగా ఃఖీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో సమన్వయం లేక రాష్ట్రానికి కేటాయించిన వాటి కోసం పోరాడడంలో విఫలం అయింది.ఇప్పుడు మా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ కొత్త ప్రభుత్వం "ప్రజా పాలన " అర్హులైన పేద ప్రజల డేటాను సేకరించింది. దాదాపు 33.88 లక్షల ఇండ్లు అవసరం కాగా, వచ్చే 5 ఏళ్లలో 1 కోటి ఇండ్లను పూర్తి చేయాలని భారత ప్రభుత్వం యోచిస్తోంది మరియు ఈ ఏడాది 6 లక్షల ఇండ్లను మెట్రో మరియు ప్రజా రవాణా సంబంధిత సమస్యలకు సంబంధించి హైదరాబాద్ వంటి నగరం దాదాపు 50 కి.మీ చుట్టూ విస్తరించడం, ప్రజా రవాణా లేక కనెక్టివిటీ లేకపోవడం నిరుద్యోగం మరియు ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటుంది,ఈ విషయంలో రాష్ట్రాలను సమీక్షించి, మద్దతు ఇవ్వాలి. గ్లోబల్‌తో పోటీ పడేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి నగరాల చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామ పంచాయతీలు పట్టణీకరణగా మారుతూ మున్సిపాలిటీలుగా మారాయన్నారు.కానీ అనధికారిక లేఅవుట్ల వలన సరైన రోడ్లు, నీటి సరఫరా మరియు మురుగునీరు వ్యవస్థ సరిగా లేవు, లేదా ప్రణాళికాబద్ధంగా లేవు, కాబట్టి ఈ క్రమంలో మా కమిటీ సమావేశాలను ఫలవంతం చేయడానికి మరియు వచ్చే 5 సంవత్సరాలలో పట్టణీకరణ జరగాలి అని కోరారు.తెలంగాణకు సంబంధించిన అంశాలపై చర్చించిన ఎంపీ చామల..హౌసింగ్ మరియు పట్టణ వ్యవహారాలకు సంబంధించిన మొదటి స్టాండింగ్ కమిటీ సమావేశానికి చైర్మన్, ఎంపీ శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు ఇతర లోక్‌సభ సభ్యులు,మరియు రాజ్యసభ సభ్యుల తో కలిసి హాజరైనారు.

వన్యప్రాణులను సంరక్షించుకోవాలి : ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఆదిలాబాద్, అక్టోబర్ 7 : వన్యప్రాణులను, అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని అటవీ డివిజన్ కార్యాలయం సమీపంలో రూ.54 లక్షలతో నిర్మించిన అటవీశాఖ నూతన సెక్షన్, బిట్ ఆఫీసర్స్ క్వార్టర్లను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.

మండలంలోని కామనపల్లి,రోటిగూడ గ్రామాల్లో పల్లె దావఖాన నిర్మాణాలకు, కవ్వాల రామ్ నాయక్ తండ, పొనకల్, చింతగూడ, రోటిగూడ, తపాల్ పూర్ గ్రామాలలో సీసీరోడ్ల, మురికి నీటి కాలువల నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? పర్యావరణ సమతుల్యత ఉంటేనే వాతావరణంలో మార్పులు, చేర్పులు జరుగుతాయన్నారు. ప్రస్తుతం అడవులను నరకకూడదని, వన్యప్రాణులను హతమార్చకూడదని ఆయన తెలిపారు. మానవాళి మనుగడకు అడవులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. వాతావరణ సమతూల్యత దెబ్బతినడం వల్లనే ప్రస్తుత చలికాలంలో చాలా ఉడుకపోస్తుందని ఆయన తెలిపారు. అడవుల్లోని రోడ్ల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

అడవులకు నష్టం కలిగించే ఆదివాసులతో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని, అడవుల్లోని ఆదివాసులు చాలా అమాయకులని, వాళ్ళని హింసించకూడదని, నచ్చచెప్పడం ద్వారానే పరిష్కార మార్గాలు లభిస్తాయని ఆయన తెలిపారు. వన్యప్రాణి సప్తహ కార్యక్రమాల సందర్భంగా గెలుపొందిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా మెమోటోలు అందజేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యేకు రేంజర్ జ్ఞాపకం అందజేశారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ,ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ జలంధర్ ,జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ వి.సుష్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, సెక్షన్, బిట్ ఆఫీసర్లు ఎస్కె నహీద పర్వీన్, ఎస్.శ్రీనివాస్, రైమోద్దీన్, కాంగ్రెస్ పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ప్రపంచం అంతా ప్రతిఘటించాలి

-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్7 : (నేటినిజం ప్రతినిధి): అమెరికా అండతోనే ఇజ్రాయిల్ పాలస్తీనా గాజా లేబనాన్ లపై వైమానిక దాడులు చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. సోమవారం వేములవాడ నంది కమాన్ వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్ల కార్డులు సీపీఎం జెండాలు చేబూని నిరసన తెలిపారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ వైమానిక దాడులు కొనసాగిస్తున్నదని సుమారు 50000మంది అమాయక పాలస్తీనియులను పొట్టనబెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి ఆదేశాలను ఇజ్రాయిల్ బేఖాతర్ చేస్తూ దాడులు చేస్తుందన్నారు. దేశ ప్రధాని అమెరికా తో జూనియర్ భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ అలీన విధానాన్ని మోడీ సర్కారు ద్రోహం చేస్తుందన్నారు. సీపీఎం ప్రపంచశాంతిని కోరుతుందని చెప్పారు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ అమెరికా ఆయుధాలను ఉత్పత్తి చేస్తూ సరిహద్దు విద్వేషాలను రెచ్చగొడుతూ యుద్ధం సృష్టిస్తోందని విమర్శించారు. వోడీ సర్కార్ అంతర్జాతీయ సంఘీభావం తెలపాలన్నారు. ప్రపంచ యుద్ధాలు అమాయకులను బలి తీసుకుంటాయని చెప్పారు. గాజా చిన్న పిల్లల హాస్పిటల్ పై ఇజ్రాయిల్ దాడి చేసి ముక్కుపచ్చలారని పసి గుడ్డులను బలితీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, ముక్తికాంత్ అశోక్, ఎరవెల్లి నాగరాజు, కోడం రమణ, మళ్లారపు అరుణ్ కుమార్, సూరం పద్మ, గురిజాల శ్రీధర్, మళ్లారపు ప్రశాంత్, శ్రీరాం సధానందం వివిధ ప్రజాసంఘాల నాయకులు అన్నల్దాస్ గణేష్, పోచమల్లు, మనోజ్,బింగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో ఉండే పోలీసులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్7 : (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా రెండవ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు సిరిసిల్ల మినీ స్టేడియంలో సోమవారం రోజున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిలుగా హాజరై శాంతికపోతాలను,బెలూన్స్ ఎగురవేశిన, అనంతరం పోలీస్ క్రీడాకారులు ఒలంపిక్ కాగడ చేతభూని తీసుకొని పరేడ్ గ్రౌండ్ చుట్టు పరుగెత్తి క్రీడాజ్యోతి వెలిగించిన అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. అధికారులు, సిబ్బందితో కలసి షటిల్,కబడ్డీ, వాలిబల్ ఆడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందనే ఉద్దేశ్యంతో జిల్లాలో రెండవ సారి స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ మీట్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహకంగా పాల్గొనాలని, ఆటల్లో గెలుపోటములనేవి సహజమెమని గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. అధికారులకు, సిబ్బంది ప్రతి ఒక్కరికి డ్యూటీ,ఫ్యామిలీ ఒత్తిడి ఉంటుందని క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వంతో పాటుగా ఆరోగ్యంగా ఉంటారన్నారు.

పోలీస్ విభాగంలో విధినిర్వహణలో క్రీడలు,యోగ అనేవి ఎంతో అవసరమైనవని మనం అందరం క్రీడలు, యోగ నిత్యా జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని,విధి నిర్వహణలో భాగంగా మనం ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొన వలసి వస్తుందని శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది 24చీ7 విధులు నిర్వహించే సిబ్బందికి ఇలాంటి క్రీడల వలన ఉద్యోగుల్లో స్నేహ స్నేహ సంబంధాలు ఏర్పడటంతో పాటుగా ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని, క్రీడలలో ఓడిన గెలిచిన పండుగ వాతావరణం మాత్రమే ఉంటుందని, సిబ్బంది ఎల్లప్పుడు ఉల్లాసంగా ఉండాలనదే ఈ క్రీడల యొక్క గొప్పదనం అన్నారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు డీఎఆర్ హంటర్, సిరిసిల్ల స్ట్రైకర్స్,వేములవాడ విక్టర్స్, వేములవాడ రుద్రస్, సిరిసిల్ల సోల్జర్స్, డీఎఆర్ రేంజర్స్ జట్ల మధ్య క్రికెట్, షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్క్స్ త్రో, జవలిన్, అథెలిటిక్స్ క్రీడలు జరుగుతాయని, ఆటలను అందరు చక్కగా సద్వినియోగ పర్చుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు కృష్ణ, మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, ఆర్ఐలు మధుకర్, రమేష్, ఎస్ఐలు, వ్యాయమ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారిక ఉత్సవంగా బతుకమ్మ.. గుర్తించిన అమెరికా ..

హైదరాబాద్, అక్టోబర్ 7 : తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ ఖ్యాతి ఖండాంతరాలను దాటింది. తాజాగా అమెరికాలోని పలు రాష్ట్రాలు బతుకమ్మ పండుగకు అధికారిక గుర్తింపునిచ్చాయి. ఇప్పటికే పలు దేశాల్లో తెలంగాణ ఆడపడుచులు అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆడుతున్న విషయం విధితవే. ప్రస్తుతం ప్రతిష్టాత్మక వైట్ హౌజ్, ఆస్ట్రేలియా ఒపేరా హౌజ్, లండన్ బ్రిడ్జ్, ఐపిల్ టవర్ తదితర చోట్ల వేడుకగా బతుకమ్మ పండుగ నిర్వహిస్తున్నారు.

తాజాగా అమెరికా రాష్ట్రాలైన నార్త్ కరోలినా, జార్జియా, చార్లెట్టే రాలేహ్, వర్జీనియా రాష్ట్రాలు బతుకమ్మ పండుగను అధికారికంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశాయి. ఆయా రాష్ట్రాల గవర్నర్లు ఈ వారాన్ని బతుకమ్మ పండగ, తెలంగాణ హెరిటేజ్ వీక్‌గా ప్రకటించారు. బతుకమ్మ వైభవాన్ని, ప్రజలను కలుపుతూ వారి మధ్య పెంపొందిస్తున్న సుహృద్భావ వాతావరణాన్ని వారు కొనియాడారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్, పలు ఇతర సంఘాలు, ప్రవాస తెలంగాణీయులు గత కొంత కాలంగా తెలంగాణ బతుకమ్మకు ఖండాంతరాల్లో గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. తాజా గుర్తింపుతో వారి కృషికి ఫలితం దక్కినట్లైంది. గతంలో సైతం కొన్ని అమెరికా సంయుక్త రాష్ట్రాలు బతుకమ్మకు అధికారిక గుర్తింపునిచ్చాయి.

ఘాటింగ్ బాల్ శిక్షకుడు మొహమ్మద్ ముఫాజిల్ గుర్తింపు

కరీంనగర్, అక్టోబర్ 7 : (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ జిల్లాలోని స్థానిక మొలంగూర్ గ్రామానికి చెందిన యువకుడు మహమ్మద్ ఫాజిల్ యునైటెడ్ షూటింగ్ బాల్ లో బాల బాలికలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య, ఉపాధ్యక్షులు గోపాలం శాలువా, మెమెంటోతో మహమ్మద్ ఫాజిల్ ను సన్మానం చేశారు. ఫాజిల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొలమూరులో చదివి చిన్న వయసులో తండ్రిని కోల్పోయి పైచదువుల కోసం క్రీడల కోసం కరీంనగర్ జిల్లాకు వచ్చి అంచ అంచనాలుగా ఎదుగుతూ వస్తున్నాడు. 2018 నుండి షూటింగ్ బాల్ జిల్లా సెక్రెటరీగా చేస్తూ కరీంనగర్ ఉమ్మడి జిల్లా బాల బాలికలకు, యువతి, యువకులకు ఇప్పటివరకు 64 మంది క్రీడాకారులకు జాతీయ స్థాయి క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా చేస్తూ క్రీడా సంఘానికి మంచి సర్వీస్ ఇస్తున్నాడు. ఈ సందర్భంగా మహమ్మద్ ఫాజిల్ ను కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు నందేళ్లి మహిపాల్, ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, కరీంనగర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆరిఫ్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లా పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అభినందించారు.

దుబాయ్‌లో బతుకమ్మ, దసరా ఉత్సవాలు

-ముఖ్య అథితిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్7 : (నేటినిజం ప్రతినిధి): దుబాయ్ లో ఈటిసిఏ, గల్ఫ్ తెలంగాణ సంఘం, స్పార్క్ మీడియా ఆధ్వర్యంలో బతుకమ్మ, అబుదాబిలో టాడ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. గల్ఫ్ కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న మేలు, గల్ఫ్ బోర్డు పై ఆది శ్రీనివాస్ చర్చించారు. ఈ సందర్భంగాఆది శ్రీనివాస్ మాట్లాడుతూగల్ఫ్ కార్మికుల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,దేశ విదేశాల్లో తెలంగాణ ప్రజలు ఎక్కడ ఉన్నా బాగుండాలని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మికుల కు ఇచ్చిన హామీ నెరవేర్చామని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి గల్ఫ్ కార్మికుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గల్ఫ్ లో మరణిస్తే 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, గల్ఫ్ భాధితుల కోసం ప్రత్యేకంగా ప్రజాభవన్ లో ప్రవాసి దివాన్ కార్యక్రమంనిర్వ హిస్తున్నామన్నారు. తెలంగాణ గురుకులలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు సీట్లు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గల్ఫ్ కార్మిక సమస్యలపై గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముందడుగు వేశామన్నారు. అరబ్ దేశాలలో సైతం బతుకమ్మ వేడుకలు జరపడం భావితరాలకు మనం ఇచ్చే మంచి సంస్కృతి అని కొనియాడారు.

కాంగ్రెస్ మోసాలను నిలదీయండి

హైదరాబాద్, అక్టోబర్ 7 : గత ఏడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలని మాజీ మంత్రి హరీశ్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదు, రుణమాఫీ పూర్తి చేయలేదు, రైతు బంధును నిలిపివేశారు, రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారు.. అని పేర్కొన్నారు.

దోస్తులతో కలిసి చర్చించండి..

ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నారు.. పది నెలలు గడిచాయి అతీ గతీ లేదు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారు.. అని వెల్లడించారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ - బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించండని తెలిపారు. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.

అంటార్కిటికాలో పెరుగుతున్న వృక్షజాలం

-తగ్గుతున్న మంచు విస్తీర్ణం:యూకే పరిశోధకుల వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: అంటార్కిటికా అంటే మంచుతో కప్పి ఉండే కొండలతో నిండి ఉండే తెల్లటి ప్రాంతం మనకు గుర్తుకు వస్తుంది. అయితే అలాంటి అంటార్కిటికా నాటకీయంగా హరితవనంగా మారుతున్నదని, గత మూడు దశాబ్దాలతో పోలిస్తే ఇటీవల కొన్ని ఏండ్లుగా 30 శాతం అక్కడ పచ్చదనం పరుచుకుందని తాజా పరిశోధన వెల్లడించింది. 1986-2021 కాలంలో అంటార్కిటికాలో వృక్ష సంపద చదరపు కిలోమీటర్ నుంచి సుమారు 12 చదరపు కిలోమీటర్లకు.. అనగా 10 రెట్లకు పైగా పెరిగింది. యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ ఎక్స్‌టర్‌కు చెందిన పరిశోధకుల బృందం ఉపగ్రహాల నుంచి సేకరించిన డాటా ఆధారంగా ఈ విషయం గుర్తించారు.

వేగంగా వేడెక్కడమే కారణం

2016-21 మధ్య మార్పు రేటు పరిశీలిస్తే అంటార్కిటికా సముద్ర-మంచు విస్తీర్ణంలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. అదే సమయంలో దానికి సమానంగా వృక్ష సంపద పెరుగుదల ఉందని వారు తమ పరిశోధనలో తేల్చారు. ప్రపంచ సగటుకన్నా అంటార్కిటికా వేగంగా వేడెక్కుతుండటమే దీనికి కారణం కావచ్చునన్నారు. ఇక్కడ పెరుగుతున్న మొక్కలలో అధిక శాతం నాచు జాతికి చెందినవని, భూమిలోని కఠినమైన పరిస్థితుల కారణంగా ఇది సంభవిస్తున్నదని పరిశోధనకు నేతృత్వం వహించిన థామస్ రొనాల్డ్ చెప్పారు. ఒక వేళ భూతాపం పెరిగితే ఈ మొక్కల పర్యావరణ వ్యవస్థలు తమను తాము మరింత స్థాపించుకుంటాయని, దీని కారణంగా అది మరింత విస్తరించి పచ్చదనం పెరుగుతుందని చెప్పారు.

నేలలు పేలవంగా ఉన్నా...

ఇక అంటార్కిటికాలో నేలను పరిశీలిస్తే అక్కడ చాలావరకు పేలవంగా ఉనికిలో లేకుండా ఉంది. అయినప్పటికీ మొక్కల పెరుగుదలలో సేంద్రియ పదార్థాన్ని జోడించడమే కాక, నేల ఏర్పడటానికి దోహదం పడుతున్నది. తద్వారా మరిన్ని మొక్కలు పెరిగి పచ్చదనం విస్తీర్ణం కూడా పెరుగుతున్నదని వారు చెప్పారు.

జైనూర్ ఆదివాసీ మహిళ డిశ్చార్జ్.. పరామర్శించిన మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్టోబర్ 7 : నెల రోజుల కిందట జైనూరులో లైంగిక దాడికి గురై చావు బతుకుల మధ్య గాంధీ ఆసుపత్రిలో చేరిన ఆదివాసి మహిళను ఆదివారం డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆసుపత్రిలో బాధితురాలిని కలిసి దుస్తులు, నగదు అందించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు చెప్పడంతో డిశ్చార్జ్ చేసి ప్రత్యేక వాహనంలో జైనూరుకు తరలించారు. ప్రభుత్వ వైద్య ఖర్చులతో ఆమె ఆరోగ్యం మెరుగైందని సీతక్క ఒక ప్రకటనలో తెలిపారు.

ఏజెన్సీలో ఆదివాసీల పై పెరుగుతున్న దాడులు, అక్రమ కేసులపై మాజీ ఎంపీ, తుడుం దెబ్బ నాయకులు సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు, ఆదివాసి సంఘాల నాయకులు ఆదివారం హైదరాబాదులో మంత్రి సీతక్కను కలిశారు. జైనూరు ఘటనలో అమాయక ఆదివాసులపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారని?. ఏజెన్సీలో తమకు రక్షణ లేకుండా పోయిందని మంత్రి సీతక్కకు వివరించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి తో ఆదివాసి సంఘాల నేతలతో భేటీ ఉంటుందని, గిరిజన హక్కులు చట్టాల గురించి సమస్యల గురించి విన్నవించుకోవాలని సీతక్క తమకు హామీ ఇచ్చినట్టు సోయం బాపురావు వివరించారు.

ఆహ్వానము
తెలంగాణ సాహితి
నాగర్‌కర్నూల్ జిల్లా
గుర్రం జాషువా సాహిత్య సమాలోచన
తేది : 08-10-2024, మంగళవారం ఉ॥ 10 గం॥కు
స్థలం : నేషనల్ హైస్కూల్, నాగర్‌కర్నూల్
అధ్యక్షత : డా. వి.భానుచందర్
జిల్లా అధ్యక్షులు, తెలంగాణసాహితి, నాగర్‌కర్నూల్
వక్తలు : డా. కోయి కోటేశ్వర్ రావు
తెలుగుశాఖాధిపతి, సిటీ కళాశాల హైద్రాబాద్
డా. వెంకట్ పరిమళ్
అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.బి.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల
అతిథులు : వల్లభాపురం జనార్ధన
రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ సాహితి
పులిజాల పరశురాములు
కె.వి.పి.యస్. జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్
పి. అబ్దుల్ వహీద్‌ఖాన్
రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణసాహితి
సామాజిక అంశంపై కవి సమ్మేళనం
ఆహ్వానం : రాము పెరుమాళ్ళు.
వందన సమర్పణ : ఏ. మోతీరాం పవార్
సమన్వయం : జిల్లా కమిటి

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.